దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

నందన్ ఎలక్ట్రానిక్స్
సెల్ నెం. 9949010118
డీలర్స్ ఇన్ : సెక్యూరిటీ సిస్టం, సీసీ కెమెరాస్, బయోమెట్రిక్ అండ్ ఫైర్ సేఫ్టీ
UNICAM SYSTEMS
CP PLUS enhancing vision
Panasonic HIKVISION
Opp. Water Tank, Durga Nagar Junction, Mailrdevpally, Hyderabad-05

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 181 | ది. 21-9-2025 | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 181 | Date : 21-9-2025 | Sunday | Pages : 8 | Rs.1/- |

## ఆదివారం అర్ధరాత్రి తర్వాత రూ.88 లక్షలు కట్టి రండి..

### -ట్రంప్ డెడ్ లైన్‌తో వణికిపోతున్న ఇండియన్ టెకీలు



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** అమెరికా కాలమానం ప్రకారం 2025, సెప్టెంబర్ 21.. ఆదివారం అర్ధరాత్రి 12 గంటలు.. ఆ రోజు సూర్య గ్రహణం కూడానూ.. ఏ ముహూర్తాన ట్రంప్ ఈ టైం చూసి డెడ్ లైన్ పెట్టారో కానీ.. ఇండియన్ టెకీలకు మాత్రం కాళరాత్రినే.. సెప్టెంబర్ 21వ తేదీ ఆదివారం అర్ధరాత్రి 12 గంటల దాటిన తర్వాత యు.ఎస్.లోకి ప్రవేశించే అవకాశం హెచ్-1బి హోల్డర్‌కు ఉండదు. అమెరికాలోకి ప్రవేశ నిషేధం. కొత్త ఫీజు నిబంధన వర్తిస్తుంది. హెచ్1బి వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ఫైల్?పై సంతకం చేసిన సంగతి తెలిసిందే. అమెరికాలోకి హెచ్ వన్ బి వీసా హోల్డర్స్?ను అనుమతించాలంటే వాళ్లు పనిచేస్తున్న సంస్థ యాన్యువల్ ఫీజుగా లక్ష డాలర్లు (రూ. 88 లక్షలకు పైగా) చెల్లించాల్సిందే. అమెరికా చేసిన ఈ ప్రకటనతో బిజినెస్ పని మీద గానీ, వెకేషన్?పై గానీ వెళ్లిన ఉద్యోగులు సెప్టెంబర్ 21 అర్ధరాత్రి 12 గంటల లోపు అమెరికా చేరుకోవాలని అమెరికాలో కార్యకలాపాలు సాగిస్తున్న ప్రముఖ టెక్ కంపెనీలు ఉద్యోగులను హెచ్చరించాయి. హెచ్‌1బి వీసాపై ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రభావం ఎక్కువగా భారతీయులపైనే ఉండటం గమనార్హం. యూఎస్ సిటిజెన్ షిప్, ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ ప్రకారం.. 2022 అక్టోబర్ నుంచి సెప్టెంబర్ 2023 మధ్య కాలంలో సుమారు 4 లక్షల హెచ్1బీ వీసాలను భారతీయులకు అమెరికా మంజూరు చేసింది. అంటే.. హెచ్ 1 బి వీసాపై అమెరికాలో కొనసాగుతున్న వారిలో దాదాపు 72 శాతం భారతీయులే కావడం గమనార్హం. సాధారణంగా హెచ్ 1 బీ వీసాలు టెక్నాలజీ రంగంలో పనిచేసే వారికే ఎక్కువగా ఇస్తారు. దీంతో అమెరికాలోని ప్రముఖ కంపెనీలు హెచ్ 1 బీ వీసా ద్వారా విదేశాల నుంచి ఉద్యోగులను రిక్రూట్ చేసుకుంటాయి. ముఖ్యంగా ఐటీ ఉద్యోగులే ఇందులో ఎక్కువగా ఉంటారు. ఇతర రంగాల్లోఉద్యోగం చేసేందుకు వెళ్లే వారైనా సరే హెచ్ 1 బీ వీసాతో పనిచేస్తూ ఇక్కడ రెసిడెన్షియల్ స్టేటస్ లేదా గ్రీన్ కార్డు కోసం ప్రయత్నిస్తుంటారు. ఇలా హెచ్ 1 బీ వీసా ద్వారా అమెరికా వెళ్లే వారిలో ఇండియన్సే 70 శాతం ఉంటారు. అమెరికాలో హెచ్ 1 బీ వీసాపై పనిచేస్తున్న వారంతా ఉద్యోగం కోల్పోతే తర్వాత రెండు నెలల లోపు తిరిగి వేరే ఉద్యోగంలో చేరాలి. లేదంటే వీసా రెన్యువల్ చేసుకోవాలి.

## విదేశాలపై ఆధారపడటమే ప్రధాన శత్రువు

### - హెచ్1బీ వీసా ఫీజు పెంపు వేళ మోదీ కీలక వ్యాఖ్యలు



**గాంధీ నగర్,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** ప్రధాని నరేంద్ర మోదీ శనివారం గుజరాత్ లో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరని, కానీ.. విదేశాలపై ఆధారపడటమే మన ప్రధాన శత్రువు అని వ్యాఖ్యానించారు. హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును అమెరికా లక్ష డాలర్లకు పెంచుతున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. 'నేడు భారత్ "విశ్వబంధు" స్ఫూర్తితో ముందుకుసాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి. విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం అత్యధిక జనాభా కలిగిన దేశం ఆత్మనిర్భర్‌గా మారాలి. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుంది. భారతదేశ అభివృద్ధిని, భావితరాలను పణంగా పెట్టలేం' అని మోదీ పేర్కొన్నారు. ఈసందర్భంగా దేశం భరించాల్సిన నష్టాల్లో షిప్పింగ్ రంగం ఒకటని మోదీ పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం మన దేశంలో తయారుచేసిన నౌకలనే మనం ఉపయోగించుకొనేవాళ్లమన్నారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ రంగం పూర్తిగా నాశనమైందని ఆరోపించారు. వారి ప్రభుత్వ హయాంలో స్వదేశంలో నౌకల తయారీపై దృష్టిపెట్టకుండా విదేశీ నౌకలకు అద్దెలు చెల్లించేందుకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. అందువల్లే ఇప్పటికీ మన వాణిజ్యంలో 90 శాతం విదేశీ నౌకల పైనే ఆధారపడుతున్నామన్నారు. ఇందుకుగాను మనం ఏటా రూ.6 లక్షల కోట్లు చెల్లిస్తున్నామని వెల్లడించారు. ఇది దేశ రక్షణ బడ్జెట్ కంటే ఎక్కువన్నారు. దీనికి ముందు భావ్‌నగర్‌లో రూ.34,200 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు.

## ఉద్యమంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత ఏపీ

- 2026 జూన్ కు ప్లాస్టిక్ రహితంగా రాష్ట్రం
- చెత్తనే కాదు..చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తాం
- కూటమి వచ్చేవరకూ పల్నాడులో ప్రజాస్వామ్యం లేదు
- రాజకీయ ముసుగులో రౌడీయిజం, నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోం
- వరికపూడిశెల పూర్తి చేసి పల్నాడు పల్లెలకు తాగు, సాగు నీరిస్తాం
- కారంపూడి పలనాటి వీరారాధన ఉత్సవాలు ప్రభుత్వమే నిర్వహిస్తుంది
- మాచర్లలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు



**మాచర్ల,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** రాష్ట్రం నుంచి ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు కాలుష్య రహితంగా మార్చేందుకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఫ్రీ ఏపీ ఉద్యమం చేపట్టినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ ఉద్యమం ద్వారా 2026 జూన్ నాటికి రాష్ట్రాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహితంగా మారుస్తామని ఆయన వెల్లడించారు. శనివారం పల్నాడు జిల్లా మాచర్లలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. మాచర్లలో స్థానిక చెరువు వద్ద పేరుకుపోయిన చెత్త తొలగింపు కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. చెరువు గట్టు, పరిసర ప్రాంతాల్లో బహిరంగంగా ఉన్న చెత్తను, గట్టు వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను మున్సిపల్ కార్మికులతో కలిసి సీఎం తొలగించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సీఎం సందర్శించారు. సఫాయి కార్మికులు, వైద్య సిబ్బందితో ముఖ్యమంత్రి సంభాషించారు. వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. డ్వాక్రా మహిళా సంఘాలకు రూ.52 కోట్ల విలువైన చెక్కును అందించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు.

**కూటమి వచ్చాకే మాచర్లకు స్వాతంత్ర్యం..** రాజకీయ ముసుగులో రౌడీయిజం, నేరాలు, ఘోరాలు చేస్తే చూస్తూ ఊరుకోమని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. ప్రజలు అధికారం ఇచ్చింది మంచి పాలన అందించడానికే కానీ ప్రజలపై దాడులు చేయడానికి కాదని అన్నారు. ప్రజల ఆస్తులకు రక్షణగా నిలవాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులపై ఉందన్నారు. చెత్తనే కాదు ..చెత్త రాజకీయాలను కూడా క్లీన్ చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దీనిపై సీఎం మాట్లాడుతూ " మాచర్ల ప్రజల ముఖాల్లో ఆనందాన్ని చూస్తున్నాను. ఈ ఆనందం శాశ్వతంగా ఉండాలని కోరుకుంటున్నాను. నాలాంటి వారే గత ప్రభుత్వంలో మాచర్లకు రాలేక పోయామంటే సామాన్యుల పరిస్థితి ఏంటి. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ప్రజలు స్వేచ్ఛగా ఉన్నారని మిమ్మల్ని చూస్తుంటే అర్థం అవుతోంది. రాజీవ్ గాంధీ హత్య జరిగినప్పుడు మాచర్లలో రౌడీలు, ముఠా నేతలు స్థానిక ప్రజల ఆస్తులను ధ్వంసం చేశారు. ఎన్నో ఏళ్లుగా మాచర్లలో ప్రజాస్వామ్యం లేదు. ఎన్నికలు లేవు. గత ప్రభుత్వంలో నేను మాచర్ల రాకుండా నా ఇంటికి తాళ్లు కట్టారు. ఆ తాళ్లతో వాళ్లు ఉరితాళ్లు వేసుకున్నారు. మాచర్ల మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ నేతలపై దాడి చేశారు. సీమలో ముఠా రాజకీయాలు లేకుండా చేశాను. పల్నాడులో రౌడీయిజం చేస్తే చూస్తూ ఊరుకోను. ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండండి. ప్రజా ప్రతినిధులు, ప్రజల ఆస్తులకు రక్షణగా నిలబడాలి ..విద్రోహ శక్తులుగా మారకూడదు". అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

**చెత్తనే కాదు...చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తా..** "స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'కోసం పల్నాడుకు వచ్చాను. స్వచ్ఛాంధ్ర అంటే చెత్తను తొలగించి రాష్ట్రాన్ని పరిశుభ్రంగా చేయడం. గత ప్రభుత్వం లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను రోడ్లపై వదిలేసి పోయింది. చెత్తపైనా పన్ను వేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చెత్త పన్నుతో పాటు వారు వదిలివెళ్లిన చెత్తనూ తొలగించాం. రోడ్లపై చెత్తతో పాటు చెత్త రాజకీయాలను క్లీన్ చేస్తాం. ప్రజాగ్రహం ఎలా ఉంటుందో ఎన్నికల్లో చూశాం.

## జనసేన పార్టీలో 'శ్రీకాళహస్తి చైర్మన్ చిచ్చు'.. పవన్ కల్యాణ్‌కు స్ట్రాంగ్ వార్నింగ్



**శ్రీకాళహస్తి,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన నామినేటెడ్ పోస్టుల భర్తీ జనసేన పార్టీలో చిచ్చురేపింది. ఒక సామాన్య కార్యకర్తకు పదవి లభించడంపై సొంత పార్టీ నాయకులే అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అతడికి ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంతో పవన్ కల్యాణ్‌కు చిక్కుల్లో పడ్డారు. జనసేన పార్టీలో విభేదాలు తారస్థాయికి చేరుకున్నాయి. ఇప్పటికే అధికారంలోకి వచ్చినా తమకు అవకాశం దక్కడం లేదని తీవ్ర అసంతృప్తిలో ఉన్న జనసేన పార్టీ నాయకుల్లో నామినేటెడ్ పోస్టు తీవ్ర సంచలనం రేపుతోంది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. కూటమి నేతల్లో శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్ పదవి చిచ్చు రేపుతోంది. జనసేన పార్టీ నాయకుడు కొట్టే సాయి ప్రసాద్‌కు ఆలయ చైర్మన్ పదవి ఎంపిక చేయడంపై సొంత పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై పవన్ కల్యాణ్‌కు జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ ఇన్‌చార్జి వినుత కోట బహిరంగ లేఖ రాశారు. 'శ్రీకాళహస్తి ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పదవి కొట్టే సాయి ప్రసాద్‌కు ఇవ్వడంపై అభ్యంతరం తెలుపుతూ.. పునరాలోచించాలని విజ్ఞప్తి' అని తెలిపారు. కొట్టే సాయి ప్రసాద్‌కు పదవి ఇవ్వడాన్ని తాను పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. మహిళలంటే కనీస గౌరవం లేని వ్యక్తికి పవిత్ర పుణ్యక్షేత్రం అయిన శ్రీకాళహస్తి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పదవి ఇవ్వడం సమంజసం కాదు' అని వినూత కోట తెలిపారు. 'నాపైన జరిగిన రాజకీయ కుట్రలో ప్రధానమైన వ్యక్తుల్లో కొట్టే సాయి ప్రసాద్ ఒకడు. దీనికి సంబంధించిన పూర్తి ఆధారాలు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి.. మీ దృష్టికి, నాదెండ్ల మనోహర్ దృష్టికి తీసుకెళ్లా. ఆధారాలు కూడా ఇచ్చాం' అని లేఖలో వినూత కోట వివరించారు. 'బహుశా నాకు జరిగిన ఇంత పెద్ద సమస్య మీ దృష్టికి చేరలేదని భావిస్తున్నా. నిజాయితీగా నిజంగా కష్టపడ్డ వారిని గుర్తించి ఎంపికి చేయాలి' అని పవన్ కల్యాణ్‌కు వినూత కోట విజ్ఞప్తి చేశారు. 'మహిళలంటే గౌరవం లేని వ్యక్తికి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న నన్ను భౌతికంగా లేకుండా చేయాలని.. రాజకీయాలకు దూరం చేయాలని, క్యారెక్టర్ దెబ్బ తీసే కుట్రలు చేసిన వ్యక్తుల్లో ఒకకడైనా కొట్టే సాయి ప్రసాద్‌కి పవిత్ర పుణ్యక్షేత్రం ఆలయ చైర్మన్ పదవి ఇవ్వడం సమంజసం కాదని వినూత కోట స్పష్టం చేశారు.

## ఒక మాజీ మంత్రికి చర్చకు, ప్రశ్నోత్తరాలకు తేడా తెలియకపోవడం సిగ్గుచేటు

- శాసన సభ సమావేశాలపై అవగాహన లేని జోగి
- మైలవరం సమస్యలపై ఏనాడైనా మాట్లాడావా?
- ప్రశ్నోత్తరాల్లో చర్చకు రానున్న బూడిద కాలుష్య సమస్య
- మాజీ మంత్రి జోగిపై టీడీపీ నాయకుల ఫైర్



**ఇబ్రహీంపట్నం,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** పదేళ్లు ఎమ్మెల్యేగా, రెండున్నర సంవత్సరాలు మంత్రిగా పనిచేసిన జోగి రమేష్ శాసన సభ సమావేశాలపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని టీడీపీ నేతలు మండిపడ్డారు. ఇబ్రహీంపట్నం టీడీపీ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు మాట్లాడారు. మాజీ మంత్రి జోగికి సభలో చర్చకు, ప్రశ్నోత్తరాలకు తేడా తెలియకపోవటం సిగ్గుచేటన్నారు. శాసనసభా సమావేశంలో భాగంగా పారిశ్రామికవేత్తల చర్చ జరిగి రియల్ టైం సోలార్ ఎనర్జీపై వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడారని, అది జీర్ణించుకోలేక అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బూడిద కాలుష్య సమస్య.. ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు సోమవారం ప్రశ్నోత్తరాల్లో భాగంగా చర్చకు రానుందన్నారు. ఇది ముందే తెలిసి ఆ గొప్పతనం తన ఖాతాలో వేసుకునేందుకు జోగి తొందరపడి అభాసు పాలయ్యారని విమర్శించారు. మైలవరం నియోజకవర్గంలో ఏం జరుగుతుందో కూడా మంత్రిగా పనిచేసిన జోగి రమేష్ కు తెలియకపోవడం శోచనీయమన్నారు. నూజివీడు - వెల్వడం రోడ్డు టెండర్ పూర్తయి శంకుస్థాపన కూడా జరిగిందని, బుడమేరు కు పడిన గండ్లు దాదాపు 99 శాతం పూర్తయ్యాయని, అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుంటే చూడలేక కళ్లు ఉన్న కబోదిలా జోగి వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఏదో తన ఉనికి చాటుకోవడానికి రాజకీయంగా పబ్బం గడపుకోవడానికి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పై అవాకులు, చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. మంత్రిగా జోగి రమేష్ మైలవరానికి చేసింది ఏమిటని ఘాటుగా ప్రశ్నించారు. ఇకనైనా ఎమ్మెల్యే పై అవాకులు, చవాకులు మానుకోవాలని, లేనిపక్షంలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

## రామచంద్రపురం హైస్కూల్లో మంత్రి సుభాష్ ఆకస్మిక తనిఖీలు

- మాదక ద్రవ్యాలు వాడుతున్నారంటూ ఫిర్యాదులు
- విద్యార్థులకు క్లాస్.. కౌన్సిలింగ్..జీవిత పాఠాలు..
- 10 మంది విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆదేశాలు



**రామచంద్రపురం,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం లోని కృత్తివెంటి పేర్రాజు పంతులు హైస్కూల్లో శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నేరుగా 9,10 th తరగతి గదిలోనికి వెళ్లి అక్కడ పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థులతోనూ ఉపాధ్యాయులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సుమారు పదిమంది విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు అయ్యారనే విషయాన్ని తెలుసుకుని అసహనం వ్యక్తం చేసి అనంతరం విద్యార్థులకు క్లాస్ తీసుకుని జీవిత పాఠాలు బోధించారు. చెడు వ్యసనాలకు దగ్గరైన పదిమంది విద్యార్థుల తల్లిదండ్రులను పిలిపించి, వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆదేశించారు. విద్యాసంస్థలకు దూరంగా సిగరెట్లు, గుట్కామత్తు పానీయాల షాపులు ఉండేలా చూడాలని పోలీస్ అధికారులు ఆదేశించారు. విద్యార్థులకు మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి స్కూల్లోనూ ఈ తరహా తనిఖీలు నిర్వహించి యువతను సన్మార్గంలో నడిపేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ యవ్వన, కౌమార దశలో విద్యార్థిని విద్యార్థులు చెడు సావాసాలకు లోను కాకుండా అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. నేటి ఆధునిక సమాజంలో కల్చర్ పేరుతో యువత చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని, విద్యార్థులంతా సక్రమంగా చదువుకొని జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని సూచించారు. చెడు స్నేహాలకు, చెడు దురలవాట్లకు దూరంగా ఉండి మంచి సమాజానికి, ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థుల ప్రవర్తన పై పరిశీలన ఉంచాలని, సమాజం పట్ల బాధ్యత కలిగి వ్యవహరించేలా టీచర్లు కృషి చేయాలని సూచించారు. మంత్రి సుభాష్ ఆకస్మిక పర్యటనతో ఒకపక్క విద్యార్థులు, మరోపక్క అధ్యాపకులు కొంత సమయం ఏం జరుగుతుందో తెలియక హైరానా పడ్డారు.

## వివేకానంద హైస్కూల్ లో దసరా సంబరాలు






**మైలవరం,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** స్థానిక వివేకానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకొని శని వారం దసరా సంబరాలు వైభవంగా జరిగాయి. విద్యార్థులు అమ్మవారి పదకొండు రూపాల వేషధారణలో ఆకట్టుకున్నా రు. అదివో అల్లదివో అంటూ చిన్నారులు చేసిన కూచిపూడి నృత్యం అందరినీ ఎంతగానో ఆకట్టుకుంది. చెడుపై మంచి సాధించిన విజయా నికి ప్రతీకగా విజయదశమి జరుపుకుంటామని ప్రిన్సిపాల్ ఎం వి.శ్రీనివాసరావు మరియు స్కూల్ కరస్పాండెంట్ పి.రాజారెడ్డి విద్యార్థులకు పండుగ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం విద్యార్థులచే బతుకమ్మని నిలబెట్టి చేయించిన నృత్యాలు, కోలాటాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అందరు ఉత్సాహంగా పాల్గొని విద్యార్థులతో కలసి సందడి చేశారు.

## ప్రజా ప్రభుత్వంలో ప్రజల వద్దకే పాలన ఆచరణ అమోఘం - కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్‌పల్లి ,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేస్తున్నది ప్రజా ప్రభుత్వమని నిరంతరం ప్రజలకు అందుబాటులో అండగా ఉంటుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు మరియు జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ డివిజన్లో సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా మంజూరైన చెక్కులను ఇద్దరు లబ్ధిదారులకు రమేష్ స్వయంగా వారి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని ప్రభుత్వ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఇవ్వడం ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్త సాంప్రదాయానికి నాంది పలికింది అన్నారు. మూతపడిన ఐడియల్ కంపెనీ ఎన్నో ఏళ్లుగా వాటర్ వర్క్స్ కు సుమారు రూ.40 కోట్లు బాకీ పడిందనీ ఈ కారణంతో కంపెనీలో పనిచేసి రిటైర్ అయిన 170 కుటుంబాలకు వాటర్ వర్క్స్ సంస్థ నీటి సరఫరాను నిలిపివేసింద నీ సదరు బాధితులు రమేష్ కి సమస్యను విన్న వించడంతో ఆయన వాటర్ వర్క్స్ యాజమాన్యంతో మాట్లాడి వెంటనే నీటి సరఫరాను పునరుద్ధరించేలా చర్యలు తీసుకున్నారు. దీంతో వారు రమేష్ కి వాటర్ వర్క్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లక్ష్మయ్య, కుక్కల రమేష్ ,అరుణ్, మధు, నర్సింగరావు, శివా చౌదరి రాజేందర్, జ్యోతి ,రజిని, తదితరులు పాల్గొన్నారు.

## మదీనా మొబైల్స్ లో ఒప్పో ఎఫ్ 31 సిరీస్ ఆవిష్కరణ






**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** రోజు రోజుకు మారిపోతున్న టెక్నాలజీ తో సామాన్యుడు సైతం పోటీ పడుతున్నాడు. దానికి తగ్గట్టు సెల్ ఫోన్ ప్రపంచంలో నూతనవరవడి సృష్టిస్తున్న ఒప్పో శుక్రవారం సాయంత్రం హనుమాన్ జంక్షన్ మదీనా మొబైల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ పర్నిచర్స్ లో ఒప్పో ఎఫ్ 31 సిరీస్ ను హైదరాబాద్ కు చెందిన ఇనస్టాగ్రాం ఇన్ఫ్లెన్సర్ పద్దు పద్మావతి లాంచింగ్ చేశారు. మదీనా మొబైల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ నిర్వాహకులు అబ్దుల్ ఖలీల్ తనదైన శైలిలో ప్రసంగించి ఒప్పో ఎఫ్ 31 గురించి పనిచేసే విధానం , బేటరీ పనితీరు గురించి వివరించి సభికులను విశేషంగా ఆకట్టుకున్నారు. తన వ్యాపారాన్ని నాలుగు నెలల కాలంలో పదింతలు పెంచుకోగలి ఒప్పో సెల్ ఫోన్ అమ్మకంలో ఆంధ్ర ప్రదేశ్ లోనే నంబర్ వన్ స్థానంలో నిలిచి కంపెనీ ఉన్నతాధికారుల నుండి అభినందనలు సన్మానాలు అందుకున్నారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు చుట్టుప్రక్కల గ్రామాల నుండి ప్రజలు తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ రిటైల్ మేనేజర్ మనోహర్, జోనల్ మేనేజర్ భరత్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా విజయవాడ కు చెందిన లావణ్య వ్యవహరించారు.

## ప్రతి శనివారం సాంస్కృతిక కార్యక్రమాలు



**విస్సన్నపేట,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** స్థానిక సెయింట్ థెరిసా హైస్కూల్ నందు విద్యార్థినులకు ప్రతి శనివారం సాయంత్రం ఆహ్లాదక రమైన వాతావరణంలో ఆటపాటలలో శిక్షణ ఇస్తున్నట్టు హెచ్ఎం తెలిపారు. విద్యార్థునులలో మానసిక ఉల్లాసాన్ని పెంచేందుకు వారిలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వర్షం జల్లులు పడే సినీ ఎఫెక్ట్ తో మాయ లోడు సినిమాలోని చినుకు చినుకు అందెలతో చిటపట చిరు సవ్వడితో సాంగ్ కు వర్షపు చినుకుల జల్లుల మధ్య విద్యార్థినిలతో నృత్యం చేయించారు. ఉల్లాసంగా ఉత్సాహంగా నృత్యం చేయడం జరిగింది.

## చోరంపూడిలో మంచి నీటి పైప్ లైన్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కాగిత....





**కృత్తివెన్ను,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** బంటుమిల్లి మండలం చోరంపూడి గ్రామం లో శనివారం ఎస్టీ కాలనీకి మంచినీటి పైపులైన్ కు శంకుస్థాపన చేసిన పెడన నియోజకవర్గం శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది అన్నారు. ఎన్నికల హామీలలో అన్ని హామీలను నెరవేరుస్తూ ప్రజలకు కూటమి ప్రభుత్వం చేరువైందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేవు నాగలక్ష్మి. కూనాపరెడ్డి వీరబాబు ఇల్లూరి లీలా కృష్ణ రేవు గోపాలకృష్ణ అంగర రంగనాథ్ శే రు ఏడుకొండలు వల్లబు జనార్ధన్ కూటమి నాయుకులు తది తరులు పాల్గొన్నారు

## ప్రతిభను ప్రోత్సహించేందుకు లైన్స్ ఆధ్వర్యంలో పురస్కారాలు



**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహిస్తూ పోటీతత్వం పెంచేందుకు నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్టు లయన్స్ క్లబ్ కార్యదర్శి మాకినేని శ్రీనివాసరావు, కోశాధికారి అక్కినేని రాఘవేంద్రరావు తెలిపారు. వేలేరు హైస్కూల్లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందజేసి అభినందించారు. ప్రవాసాంధ్రులు వల్లంకొండ కిరణ్, రఘుచరణ్ సోదరులు తమ తండ్రి సత్యనారాయణ జ్ఞాపకార్థం 6 నుంచి 10వ తరగతి వరకు చదువులో ప్రతిభ చూపిన ఐదుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి 5000 చొప్పున మొత్తం 25000 నగదు ప్రోత్సాహకాలను లయన్స్ సభ్యుడు మత్తి రాంబాబు ద్వారా అందజేసినట్లు హెచ్ ఎం కొమ్మా విజయ్ వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు నందిగం స్వామి, కల్లేపల్లి నారాయణరావు, కలపాల రంగారావు ,నందూరి శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు కృషి

● అతివలు ఆరోగ్యంగా ఉంటేనే మెరుగైన సమాజం ● స్వస్త్ నారి సశక్త అభియాన్ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు సత్యం, కమిషనర్ రాజు.





**రామచంద్రపురం,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** మహిళల ఆరోగ్య భద్రత కోసం, వారిని పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజం సాధించవచ్చని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ కెవివిఆర్ రాజు లు పేర్కొన్నారు. స్వస్త్ నారీ సశక్త అభియాన్ కార్యక్రమంలో భాగంగా శీలంవారి సావరం గ్రామంలో డాక్టర్ సుధీర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇరువురు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా ప్రభుత్వం ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు అన్ని గ్రామీణ, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, ఏరియా హాస్పిటల్, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన సదస్సులు నిర్వహించి వైద్య సేవలు అందిస్తారన్నారు. ముఖ్యంగా మహిళల్లో గుండె జబ్బులు, మధుమేహం, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వాటిపై అవగాహన కల్పిస్తారన్నారు. అలాగే మహిళలు, కిషోర్ బాలికలలో రక్తహీనతను గుర్తించి తగు చికిత్స అందిస్తారన్నారు. గర్భిణీ స్త్రీలకు, కిషోర్ బాలికలకు రక్త పరీక్షలు, పిల్లలలో సికిల్ సెల్ ఎనీమియా గుర్తించి వారికి చికిత్స అందిస్తారన్నారు. మహిళలు కిషోర్ బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ రాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా యుక్త వయసు బాలికలు మహిళలు ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించు కోవాలని కోరారు. అలాగే రక్త పరీక్షలు నిర్వహించడం, ఆయుష్మాన్ ఆరోగ్య కార్డులు అందించడం, వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం, గర్భిణీ స్త్రీలకు ఎం సి పి కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలును మహిళలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్ సుధీర్ మాట్లాడుతూ మహిళలు తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలపై సభలో వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎంసి చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, ఎస్ కె పి పీ ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవిల్లి శివ, కూటమి పార్టీ నాయకులు కడియాల రాఘవన్, చందమామ వాసు, కంచుమర్తి బాబురావు,బుంగా రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఆటపాటలలో శిక్షణ శ్రీ శ్రీ విద్యాసంస్థల నిర్వాహకులు



**విస్సన్నపేట,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** స్థానిక శ్రీ శ్రీ టెక్నో విద్యాసంస్థల ప్రాంగణంలో చిన్నారులకు బతుకమ్మ పండుగ విశిష్టత కోలాటం ఆటపాటలు తదితరాలలో శిక్షణ ఇస్తున్నట్లు నిర్వాహకులు ఎన్ వెంకట్ ఆర్ పి రాజేశ్వరి రెడ్డి తెలియజేశారు. శిక్షణ ఇచ్చే టీచర్లు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ విశిష్టత పండుగ కథ ఆకాశంలో బతుకమ్మ సంబరాలు బతుకమ్మ ఆట భాద్రపద మాస అమావాస్య నుండి తొమ్మిది రోజులు పాటు జరుపుకుంటారని ఈ బతుకమ్మ( గౌరీ) పండుగ లేద సద్దుల పండుగ దసరాకి రెండు రోజులు ముందు వస్తుందని హిందువుల గృహాలలో పండుగ సంబరాలు కుటుంబ కోలాహాలు కలయికలతో నిండిపోయి ఉంటుందని ఈ పండుగలో ఒకటి బతుకమ్మ పండుగ మరి ఒకటి దసరా (విజయదశమి) అయితే బతుకమ్మ పండుగ గతంలో తెలంగాణలో మాత్రమే భారీగా నిర్వహించే వారని ఇప్పుడు ఆంధ్ర రాష్ట్రంలో కూడా అనేక చోట్ల ఆడపడుచులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చిన్నారులకు అన్ని పండగల గురించి సంబరాల గురించి అవగాహన కల్పిస్తున్నామని రంగురంగుల పూలను పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ ఒక లయతో అడుగులు వేస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడే విధానాన్ని కోలాటం తదితరాలను లయబద్ధంగా నేర్పుతున్నామని బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వు బతుకమ్మ సద్దుల బతుకమ్మ ఇలా తొమ్మిది రోజులు పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా సెలయేరులలో నిమజ్జనం చేసే విధానాన్ని తెలియజేస్తున్నామన్నారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటలో ఆడపడుచుల కష్టసుఖాలు ప్రేమా స్నేహం బంధుత్వం ఆప్యాయతలు భక్తి భయం మొదలైన ఈ పాటలో దర్శనమిస్తాయన్నారు. బాల్యం నుండే మన సంస్కృతి సాంప్రదాయాల గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేస్తామన్నారు.

## పెండింగ్ లో ఉన్న డిఏ లను మంజూరు చేయాలి - కే.సత్యనారాయణ రెడ్డి






**విజయవాడ/జగ్గయ్యపేట,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** ఉద్యోగులకు సంబంధించి పెండింగ్లో ఉన్న నాలుగు డి ఏ లను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయ్యాలని జిల్లా అధ్యక్షులు కె సత్యనారాయణ రెడ్డి డిమాండ్ చేసారు. స్థానిక ఎన్జీఓస్ హోమ్ నందు జగయ్యపేట తాలూకా యూనిట్ అధ్యక్షులు కె వెంకట్రావు అధ్యక్షతన సర్వ సభ్య సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంనకు ముఖ్య అతిధులుగా ఏపీ ఎన్జీజీఓస్ అసోసియేషన్ పశ్చిమకృష్ణ, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కె సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి పి రమేష్ హాజరైనారు. జిల్లా అధ్యక్షులు కె సత్యనారాయణ రెడ్డి కార్యదర్శి పి రమేష్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న సంఘం ఏపీ ఎన్జీజీఓస్ సంఘమని, 70 సంవత్సరాల చరిత్ర కలిగి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు అనేక రాయితీలను ప్రభుత్వం నుండి కల్పించిన సంఘం ఏపీ ఎన్జీజీఓస్ సంఘమని ఆయన అన్నారు. ఉద్యోగుల డిమాండ్ల సాధనకై ప్రభుత్వాలపై ఉద్యమాలు చేసినా సందర్భాలు కూడా అనేకమున్నాయన్నారు. ఉద్యోగులుగా మేము ప్రభుత్వం దగ్గర దాచుకున్న జీపిఎఫ్, ఏపీజీఎల్ఐ డబ్బులను కూడా అవసరాలకు తిరిగి తీసుకోలేని పరిస్థితి గతంలో ఉండేదని, కొత్త కూటమి ప్రభుత్వం వచ్చాక నుమారు7500 కోట్ల రూపాయల జీపిఎఫ్ ఏపీజీఎల్ఐ బిల్లులు మంజూరు చెయ్యడం జరిగిందన్నారు. జీపిఎఫ్, ఏపీజీఎల్ఐ బిల్లులను ఎప్పటికప్పుడు పరిషరించేవిధంగా ప్రభుత్వంతో మాట్లాడి చేసిన రాష్ట్ర అధ్యక్షులు ఎ విద్యాసాగర్ ప్రధాన కార్యదర్శి డివి రమణ లపై ఉద్యోగుల నమ్మకం మరెంత పెరిగిందన్నారు. పెండింగ్ లో ఉన్న డీఏ లను కూడా పండుగకు ముందే ప్రభుత్వం నుండి ఇప్పిస్తారనే ఆశాభావంతో ఉద్యోగులు ఉపాధ్యాయులు ఉన్నారని ఆయన తెలిపారు. జిల్లాలోని అన్ని తాలూకా యూనిట్ల పరిధిలోని ప్రభుత్వ శాఖలలో పనిచేసే అధికారులు ఉద్యోగులతో ఏపీ ఎన్జీజీఓస్ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్తుంటే ఉద్యోగుల నుండి విశేష స్పందన వస్తుందని ఆయన తెలిపారు. ఎన్జీజీఓస్ మాసపత్రిక అయిన ఎన్జీఓస్ సమాచారంను కూడా ప్రతి ఉద్యోగికి ఉపాధ్యాయునికి అందేవిధంగా చూడాలని జగయ్యపేట తాలూకా యూనిట్ కార్యవర్గాన్ని కోరారు. ఈ సమావేశంలో ఏపీ ఎన్జీజీఓస్ జిల్లా ఉపాధ్యక్షులు యం రాజుబాబు, ఆర్ శ్రీనివాసరావు, జి రామకృష్ణ, తాలూకా యూనిట్ కార్యదర్శి టి బాబూరావు, యూటీఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యం కృష్ణయ్య, రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం జగయ్యపేట అధ్యక్షులు అర్బన్ అలీ, కార్యదర్శి యం కోటేశ్వరరావు, గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల సంఘం రాష్ట్ర కోశాధికారి పుల్లారావు, ఏపీ ఎన్జీజీఓస్ నాయకులు ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు పాల్గొన్నారు.

## ఏం.పి.పి.కార్యాలయం లో వాలంటీర్ టీచర్స్ కు ట్రైనింగ్



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** ఆంధ్రపదేశ్ ప్రభుత్వం అక్షరాంధ్ర లో భాగంగా వయోజన విద్యాశాఖ మండలాల్లో నిరంక్షారాస్యులు అయ్యిన వయోజనులను అక్షరాస్యులను చేయుటకు పెనుగంచిప్రోలు మండలం లోని వెలుగు డి ఆర్ డి ఏ.మరియు ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ లనుండి 380 మంది వాలంటీర్ టీచర్స్ కు ట్రైనింగ్ ఇచ్చి వారి ద్వారా పెనుగంచిప్రోలు మండలం లో 3800 మంది నిశక్షారాస్యులైన వయోజనులకు విద్యనేర్పించుటకు ప్రణాళిక ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీఓ జి. శ్రీను మరియు ఏపీఎం, ఏ పి ఓ ల ద్వారా వాలంటీర్ టీచర్స్ కు శిక్షణ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మార్కంపూడి గాంధీ, జడ్పిటిసి ఊట్ల నాగమణి, ఎంఈఓ రవీంద్ర, ఏపిఎం ఏపీఓ మరియు ఎఫ్ఏ లు ఎస్ హెచ్ జి యానిమేటర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## గ్రీన్ ఏపీలో భాగంగా జీజీహెచ్ లో మొక్కలు నాటిన సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి



**కాకినాడ,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో స్వచ్ఛ భారత్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ను హరితాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దే క్రమంలో మొక్కలు నాటారు. అలాగే స్వస్థ నారి స్వసక్త పరివార్ లో భాగంగా తల్లి బిడ్డల ఆరోగ్యం సంరక్షించే దిశగా వైద్య శిబిరం నిర్వహించారు. దీనిలో భాగంగా క్యాన్సర్ నివారణ, రక్తహీనత మహిళలలో రక్తహీనత గుర్తింపు, నివారణ క్షయ వ్యాధి నివారణ,యుక్త వయస్సు వారిలో చిన్నపిల్లలలో స్థూల కాయలను నివారించుటకు తీసుకొనవలసిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్లు గురించి సలహాలు, మానసిక ఇబ్బందులు చిన్న పిల్లల ఆరోగ్యం పరిరక్షణ మొదలగు ఇబ్బందులను గుర్తించి వారికి మందులు ఇవ్వడం జరిగినది. రక్తదాన శిబిరం నిర్వహించి రక్తం ప్రాముఖ్యత, రక్తదానం ఆవశ్యకత గురించి తెలుపుతూ ర్యాలీని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాలలో డిప్యూటీ కలెక్టరు అడ్మినిస్ట్రేటర్ ఎం. శ్రీధర్ డిప్యూటీ సూపరింటెండెంట్ డా. శ్రీనివాసన్,సిఎస్ ఆర్ ఎంవో డా. మెహర్,డా. అనురాగ్మయి,డా. సుజాత, డా.రాజేశ్వరి,డా. వరప్రసాద్,డా. యమున, డా.లావణ్య, డా. వినీలా, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-1 కల్పన,మౌళి,సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర




**కృత్తివెన్ను,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్య క్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు ఈ రోజు పాఠ శాల ప్రధాన ఉపాధ్యాయుడు టి వి ప్రసాదు అర్ధ్వర్యం లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల చుట్టూ శుభ్రత పాటించడం,తరగతి గదులలో,ప్రాంగణంలో స్వచ్ఛత పాటించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీ లో కొప్పినీడి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భోజనానికి ముందు,తరువాత చేతులు సబ్బుతో కడుగు కోవాలని,అలాగే మన పాఠశాల,తరగతి గదులు,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేసుకోవాలని,ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ లు వాడకం నిషేధించాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు యేసు పాదం, విజయ్ కుమార్, రాజ్యలక్ష్మి, యేసుబాబు, మురళీ కృష్ణ,గ్రామ సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రప్రదమ ఘనసన్మానం నిర్వహించిన ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షుడు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు



**విస్సన్నపేట,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :**విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టబోతున్న బొర్రా రాధాకృష్ణ గాంధీకి రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు, విస్సన్నపేట మండల టిడిపి అధ్యక్షులు సుబ్బారావులు పట్టు శాలవాలతో సుగంధ పరిమళాలు వెదజల్లే పుష్పగుచ్చములతో ఘనంగా సన్మానించారు. ప్రప్రదంగా తొలి సన్మానం మంచి మనసు కలిగిన సత్ బ్రాహ్మణుని చేతుల మీదుగా జరగటం శుభసూచకమని సంతోషకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ తెలుగు రైతు ఉపాధ్యక్షుడు ధమాలపాటి సాంబశివరావు,కందుల నరేష్, నరసాపురం టిడిపి నాయకులు శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు.

## నరకానికి దగ్గర స్వర్గానికి దూరం



**తిరువూరు,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** తిరువూరు మండలం కోకిలం పాడు గ్రామానికి వెళ్లే రహదారి భారీ గోతులతో దర్శనమిస్తోంది గత వైసిపి ప్రభుత్వంలో పూర్తిగా రోడ్లను విస్మరించింది ఆ గ్రామ విద్యార్థులు ప్రజలు వర్షాకాలంలో మోకాళ్ళ లోతు నీళ్లల్లో నడిచి వెళ్లవలసిన దుస్థితి గర్భిణీ స్త్రీలను ఎమర్జెన్సీగా డెలివరీకి అంబులెన్స్ లో తిరువూరు తీసుకురావాలి అంటే ఆ రోడ్డుపై గర్భిణి స్త్రీలకు నరకమే కనపడుతుంది రాత్రి వేళల్లో వాహనదారులు రోడ్డుపై ఏర్పడ్డ పెద్దపెద్ద గోతుల్లో పడి కాళ్లు చేతులు విరిగి ఆస్పత్రి పాలవుతున్నారు చినుకు పడితే చాలు కాలు జారటమే అని ప్రమాద హెచ్చరికను జారీ చేస్తున్న రోడ్డు ప్రభుత్వం మారిన తర్వాత కొత్తగా రోడ్డు నిర్మాణం జరుగుతుందనేమని ఆశపడ్డ గ్రామ ప్రజలకు ఆశ నిరాశ మిగిలిపోయింది ఎప్పుడు తమ గ్రామం

## మాలాంటి పేద వాళ్లకు దేవుడు డాక్టర్ పెనుమల్లి నాగేశ్వరావు



**తిరువూరు,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలం అక్క పాలెం గ్రామం కోలేట్ రవి మాట్లాడుతూ నా భార్యకు బాగాలేక జయ కృష్ణ హాస్పిటల్ తీసుకువచ్చాను డాక్టర్ గారు చాలా మంచి వైద్యం అందించి నా భార్య బ్రతికించారు 45 వేల రూపాయలు బిల్లు అయితే డాక్టర్ నాగేశ్వరావు గారు పేదవాడినని గ్రహించి ఫీజు 20వేల రూపాయలు తీసుకొని నా కుటుంబాన్ని కాపాడాడు ఆయనకు జీవితాంతం మా కుటుంబమంతా రుణ పడి ఉంటామని రవి కృతజ్ఞతలు తెలిపాడు

## ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో కొటవాని పాలెం లో పోషణ మాసోత్సవం



**పెడన,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** పెడన మండలం నందమూరు పంచాయతీ కొటవాని పాలెం గ్రామం లో శనివారం నాడు ఎనిమిదివ రాష్ట్రీయ పోషణ మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సమగ్ర శిశు అభివృద్ధి పథకం( ఐసిడిఎస్)బందరు రూరల్ ప్రాజెక్టు పరిధిలోఈ కార్యక్రమాలు నాలుగవ రోజు ఈసందర్భంగా సంబంధిత శాఖ వారు అవగాహనా సదస్సులు ఏర్పాటు చేసి పోషణ తో పాటు చదువు వంటల్లో వాడే నూనె వినియోగం గురించి వివరిస్తున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లల ఆహారపు అలవాట్లు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి చెపుతున్నారు సూపర్ వైజర్ జి వెంకటేశ్వరమ్మ తో పాటు వైద్య ఆరోగ్య సిబ్బంది పలు విషయాల పై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొల్లిపర జానకి ఎంపీటీసీ బొల్లా కుమార్ డా. కె మీనా దేవి ఎ ఎన్ ఎమ్ ఉమాదేవి హెచ్ ఎస్ తారక రామకృష్ణ ఎం ఎల్ హెచ్ పిపవిత్ర అంగన్వాడీ కార్యకర్తలునాగలక్ష్మి పి నాగమణి కృష్ణ ఎం నాగమణి శేషరత్తమ్మ ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

# వితంతువుల మరియు వృద్ధుల పెన్షన్ హామీలను వెంటనే నెరవేర్చాలి...

**ఎమ్మార్పీఎస్ మరియు వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కమిషనర్ కి వినతి పత్రం అందజేత**



**జవహర్ నగర్, సెప్టెంబర్ 20:(వార్తా ప్రభ)**ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వృద్ధులు వితంతువుల పెన్షన్ పెంచి ఇవ్వాలని జవహర్ నగర్ లోని ఎమ్మార్పీఎస్ మరియు వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ముందు వృద్ధులు వితంతువులు ఎమ్మార్పీఎస్, మరియు వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు అందరూ కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగ శ్రీనివాస్ రెడ్డి పూర్తి మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొయ్యడ వెంకటేష్, కొత్త నరేష్ మాదిగ, మొగిలిపాక పరుశురాం,బూడిద వెంకటేష్, విక్రమ్, వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు, వృద్ధులు, వితంతువులు, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ నగర్ ఐలా" అభివృద్ధికి నా మద్దతు ఎప్పుడూ ఉంటుంది

**- బిఆర్ఎస్ ఎల్పీ విప్ కె. పి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 20, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ 127 రంగారెడ్డి నగర్ డివిజన్ "గాంధీ నగర్ ఐలా" నూతన కార్యవర్గం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... గాంధీ నగర్ పారిశ్రామికవాడ నూతన కార్యవర్గం సభ్యులకు తన అభినందనలని. పారిశ్రామిక వాడలోని మౌళిక వసతుల కల్పనకు, అభివృద్ధికి తన మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ రోజు కార్యక్రమంలో ఐలా ఛైర్మన్ పి. స్వామి గౌడ్, కార్యదర్శి వి. రవీందర్ రావు, సంయుక్త కార్యదర్శి టి.సుధాకర్, సభ్యులు వై.జగదీష్, ఎం.సురేష్, అఖిల్, శివకుమార్ తయాల్, శివార్జున్, భద్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ కలలు కంటున్నా "వికసిత భారత్ 2047" సాధనలో ప్రతి విద్యార్థి తనవంతు కృషి చేయాలి

**కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 20 (వార్తాప్రభ):**భారత్ ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా మహిళా మోర్చా ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,గౌలిదోడి అప్పర్ ప్రైమరీ స్కూల్‌లలో ఆత్మనిర్భర్ భారత్,వికసిత్ భారత్,ఆపరేషన్ సింధూర వంటి జాతీయ అంశాలపై వ్యాసరచన,చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సర్టిఫికెట్లు,బహుమతులు అందజేయడంతో పాటు వారి శారీరక మరియు మానసిక అభివృద్ధి కోసం క్రికెట్ బ్యాట్స్, వాలీబాల్,బాస్కెట్‌బాల్,షటిల్,యోగా మ్యాట్స్, చెస్ బోర్డులు వంటి క్రీడా సామగ్రిని కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తి,సృజనాత్మకత, సామాజిక అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని,క్రీడల ద్వారా క్రమశిక్షణ,జట్టు భావన,క్రీడాస్ఫూర్తి పెంపొందుతాయని పేర్కొన్నారు. అలాగే భారత భవిష్యత్తు నిర్మాణంలో యువత పాత్ర కీలకమని,ప్రధాని నరేంద్ర మోదీ కలలు కంటున్న వికసిత్ భారత్ 2047 సాధనలో ప్రతి విద్యార్థి తన వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ రాష్ట్ర,జిల్లా,సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,మహిళా మోర్చా, యువమోర్చా,ఎస్టీ మోర్చా నాయకులు మహిళ నాయకులు,మహిళ కార్యకర్తలు అనుబంధ సంఘాల ప్రతినిధులు,అభిమానిలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# "గుప్పెడు బియ్యం"పేరుతో వరద బాధితులకు సహాయం

**రాజంపేట సెప్టెంబర్ 20 (వార్తాప్రభ):** రాజంపేట మండలంలో ఇటీవల సంభవించిన వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలకు సహాయం అందించేందుకు మహిళా శక్తి ఆధ్వర్యంలో 'గుప్పెడు బియ్యం' కార్యక్రమం కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. రాజంపేట మండలంలోని 20 గ్రామ సంఘాల పరిధిలోని 584 స్వయం సహాయక సంఘాల సభ్యులు 22 క్వింటాళ్లకు పైగా బియ్యాన్ని సేకరించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ నడిమి తండా, ఎల్లాపూర్ తండా నుండి వచ్చిన 10 మంది బాధితులకు బియ్యం బ్యాగులను అందజేశారు.

# పరిశుభ్రత ఉన్నచోటే ఆరోగ్యం, అభివృద్ధి అందుకే ప్రధాని "స్వచ్ఛభారత్"

- బిజెపి నాయకులు బోయినీ మహేష్ యాదవ్
- ప్రధాని మోడీ పేరు మీద ప్రత్యేక పూజలు, స్వచ్ఛభారత్ కార్యక్రమాలు.





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 20 (వార్తాప్రభ):**భారత్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'సేవా పఖ్వాడా' (సేవా కార్యక్రమాల పక్షోత్సవాలు)లో భాగంగా శనివారం బీజేపీ హఫీజ్ పేట్ డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షులు జితేందర్ అధ్యక్షత శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలో గల ఓల్డ్ హఫీజ్ పేట్ గ్రామంలో హనుమాన్ దేవాలయంలో మోదీ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి తదనంతరం 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నిస్వార్థ సేవ, దేశాభివృద్ధికి ఆయన పడుతున్న తపన ప్రతీ కార్యకర్తకు,ప్రతీ పౌరునికి ఆదర్శనీయం అన్ని అన్నారు. మోడీ జన్మదినాన్ని వేడుకగా కాకుండా,ప్రజాసేవతో జరుపుకోవాలనే గొప్ప సంకల్పంతో బీజేపీ 'సేవా పఖ్వాడా'ను నిర్వహిస్తోంది" అన్ని అన్నారు. పరిశుభ్రత ఉన్నచోటే ఆరోగ్యం,అభివృద్ధి ఉంటాయని ప్రధాని మోదీ ఇచ్చిన 'స్వచ్ఛ భారత్'పిలుపును స్ఫూర్తిగా తీసుకుని,అన్ని ప్రాంగణాన్ని శుభ్రపరచడం ద్వారా ప్రతి ఒక్కరికి పరిశుభ్రతపై అవగాహన పెరుగుతుంది అన్ని అన్నారు. మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో పురోగమిస్తోందని, ఆయన ఆయురారోగ్యాలతో దేశానికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రమణయ్య,రవి గౌడ్,శ్రీధర్ గౌడ్, శ్రీశైలం,సత్యనారాయణ,బాబు రెడ్డి,జగన్ గౌడ్,రాజు ముదిరాజ్, సురేష్,పవన్,పాలం శ్రీను, సుబ్బారావు,రామారావు,మునిగొండ నవీన్,రాజు,మనోజ్,దేవేందర్ దాస్,నవీన్,నాయకులు,కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలు



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 20 (వార్తాప్రభ):**భారత్ మాతాకీ జై సేవ పక్షంలో భాగంగా శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన 75 పురస్కరించుకొని మియాపూర్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మరియు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని మియాపూర్ డివిజన్ పరిధిలో గల మక్త మహబూబ్ పేట లోని గవర్నమెంట్ స్కూల్లో గుండె గణేష్ ఆధ్వర్యంలో స్కూల్లో టాయిలెట్స్ పరిసరాలను శుభ్రపరచడం జరిగింది. అదేవిధంగా ఓంకార్ నగర్ పారానంది నాగుల్ ఆధ్వర్యంలో అమ్మ పేరు మీద ఒక మొక్క నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవాపక్ష కన్వీనర్ పట్టాభిరామ్ కోకన్వీనర్లు,డి.చందు,ఏ.మన్యం జిల్లా సెక్రెటరీ మాణిక్య రావు,జిల్లా ఎస్టీ జనరల్ సెక్రెటరీ విజేందర్ సింగ్,డివిజన్ ఉపాధ్యక్షులు సురేష్ ముదిరాజ్,డివిజన్ ప్రధాన కార్యదర్శి లు,జె.శ్రీనివాస్,కె.ప్రసాద్,మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధవి,జె.శ్రీధర్,జె.రాము,దత్తు యాదవ్ సోను యాదవ్ హరి నరేష్ సీనియర్ నాయకులు ప్రభాకర్,ఓంకార్ నగర్ బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు మియాపూర్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మరియు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని మియాపూర్ డివిజన్ పరిధిలో గల మక్త మహబూబ్ పేట లోని గవర్నమెంట్ స్కూల్లో గుండె గణేష్ ఆధ్వర్యంలో స్కూల్లో టాయిలెట్స్ పరిసరాలను శుభ్రపరచడం జరిగింది. అదేవిధంగా ఓంకార్ నగర్ పారానంది నాగుల్ ఆధ్వర్యంలో అమ్మ పేరు మీద ఒక మొక్క నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవాపక్ష కన్వీనర్ పట్టాభిరామ్ కోకన్వీనర్లు,డి.చందు,ఏ.మన్యం జిల్లా సెక్రెటరీ మాణిక్య రావు,జిల్లా ఎస్టీ జనరల్ సెక్రెటరీ విజేందర్ సింగ్,డివిజన్ ఉపాధ్యక్షులు సురేష్ ముదిరాజ్,డివిజన్ ప్రధాన కార్యదర్శి లు,జె.శ్రీనివాస్,కె.ప్రసాద్,మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధవి,జె.శ్రీధర్,జె.రాము,దత్తు యాదవ్ సోను యాదవ్ హరి నరేష్ సీనియర్ నాయకులు ప్రభాకర్,ఓంకార్ నగర్ బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు

# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేత



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 20, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/-, ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ని మంజూరు చేయించి శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 132 డివిజన్ జీడిమెట్ల వాసులు మూడునూరి పుష్పవల్లి రూ . 60,000/-, చిలుకూరి యాదగిరి రూ 60,000/-, నాగిళ్ల దివ్య రూ 60,000/- , ప్రగతి నగర్ వాసులు జెర్మయ్య రామానంతుల రూ 60,000/-, షేక్ హుస్సేన్ రూ 60,000/-, తుమ్మల వెంగల్ రావ్ రూ . 60,000/-, ఎ.రామ కృష్ణ రావు రూ 60,000/-, 126 డివిజన్ జగద్గిరిగుట్ట రూ 20,000/-, ఎ.సరస్వతి రూ . 60,000/- సీఎంఆర్ఎఫ్ -మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ... సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 18 వ మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పద్మ రావు, గణేష్, షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా హిందూ స్మశాన వాటికలో పిచ్చి మొక్కలను తొలగించిన బిజెపి నాయకులు

**పచ్చదనం పరిశుభ్రత భారత ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యం..**





**జవహర్ నగర్, సెప్టెంబర్ 20:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, మరియు ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధ మల్ల ఆనంద్ గౌడ్ సూచన మేరకు జవహర్ నగర్ పశ్చిమ శాఖ అధ్యక్షులు కలికోట కమలాకర్ మరియు ఓబిసి మోర్చా ఆధ్వర్యంలోభారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు మరియు సేవా పక్షంలో భాగంగా శనివారం బాలాజీ నగర్ హిందూ స్మశాన వాటికలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. హిందూ స్మశాన వాటికలో పిచ్చి మొక్కలను తొలగించి అక్కడ ఉన్న వ్యర్థ పదార్థాలను, పనికిరాని వస్తువులను స్వచ్ఛభారత్ పేరిట శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, జవహర్ నగర్ బిజెపి ఇన్చార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఈ కార్యక్రమానికి ఓబీసీ మోర్చా జిల్లా ఇన్చార్జిలు గొంగళ్ళ రాజా రమేష్, సుజాత నాయుడు, జవహర్ నగర్ పశ్చిమ శాఖ బిజెపి అధ్యక్షులు కమల్, మరియు రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి రంగుల శంకర్ నేత, రాష్ట్ర బిజెవైఎం కార్యదర్శి ఉడుత సంతోష్ గుప్తా, రాష్ట్ర దళిత మోర్చా కార్యదర్శి సుజాత, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేందర్ యాదవ్, సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, బీజేవైఎం మాజీ అధ్యక్షులు రామ్ నాయక్, స్థానిక బిజెపి ప్రధాన కార్యదర్శులు వేపుల సన్నీ, ముచ్చర్ల యాదగిరి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మహేష్ గౌడ్, రాజేశ్వరి, మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీరెడ్డి, గిరిజన మోర్చా అధ్యక్షులు రాజు నాయక్, ఓబీసీ మోర్చా కార్యదర్శి మహేందర్, భవాని, రామ్‌లాల్ నాయక్, ఈశ్వర్ రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి లో బతుకమ్మ వేడుకలకు ప్రత్యేకత ఉంది

**వడ్డేపల్లి యామిని**





**కూకట్ పల్లి సెప్టెంబరు 20 (వార్తప్రభ):**తెలంగాణ రాష్ట్రంలోనే కూకట్పల్లి ప్రాంతంలో బతుకమ్మ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సతీమణి వడ్డేపల్లి యామిని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఇక్కడి ప్రాంతంలో 9 రోజులపాటు బతుకమ్మ వేడుకలను పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని నిర్వహిస్తామని చెప్పారు. వివిధ రకాల పూలతో బతుకమ్మను అలంకరించి రోజు పూలతో పూజిస్తామని, దేవుడిని పూజించే పూలనే పూజించే గొప్ప పవిత్రమైన పండుగ బతుకమ్మ అని వడ్డేపల్లి యామిని అన్నారు. కూకట్ పల్లిలో శనివారం జరిగిన బతుకుకమ్మ వేడుకల్లో స్థానిక మహిళలతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ చుట్టూ ఆటపాటలతో మహిళలు ఆడుతూ పాటలు పాడుతూ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

# ప్రజలందరికీ అందుబాటులో ఉంటాం.

**ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నాం - శాసనసభ్యులు కెపి వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 20 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పలు వినతులు, ఆహ్వానాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రజా సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా నియోజకవర్గంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తామన్నారు.

# డి.ఎస్.పి కృష్ణకిషోర్ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చెయ్యాలి

**మాల మహానాడు తొర్రుర్ మండల అధ్యక్షులు అనపర్తి నగేష్**



**తొర్రూర్ సెప్టెంబర్ 20(వార్తా ప్రభ)** మహబూబాబాద్ జిల్లలో సంవత్సరాలుగా దళిత విద్యార్థి సంఘల నాయకులుగా పనిచేసిన వ్యక్తులపై డిఎస్పి కృష్ణ కిషోర్, పోలీసులు అక్రమ కేసులు బనాయించి మాల మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని తక్షణమే డి.ఎస్.పిపై ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చెయ్యాలని మలమహానాడు నుంచి డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్లో కులాల పేరుతో దూషిస్తూ మీకెందుకురా ఉద్యమాలు అని హింసించడం జరిగినది ఈ సంఘటనపై కలెక్టర్, ఎస్పీ పూర్తిస్థాయిలో విచారణ జరిపి డీఎస్పీపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిఎస్పి పై చట్టపర చర్యలు తీసుకొని ఎడల మాల మహానాడు సంఘం నుండి దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధర్మయ్య మనోజ్ లక్ష్మీప్రసన్నకుమార్ రవి వెంకటేశ్వర్లు దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నుండి ప్రజల ప్రాణాలను కాపాడండి

**జోనర్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు వినతి పత్రం ఇచ్చిన జనసేన పార్టీ నాయకులు**



**కూకట్ పల్లి, సెప్టెంబర్20(వార్తాప్రభ):**కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ లోన్ ఉన్నటువంటి గూడ్స్ షెడ్ రోడ్డు సరైన డివైడర్ లేకపోవడం వల్ల ప్రతిరోజు యాక్సిడెంట్ గురవడం జరుగుతుందనీ, పెద్ద ప్రమాదం జరిగి ప్రాణాపాయం అయ్యేంతవరకు ఎదురుచూడకుండా తక్షణమే ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా జనసేన పార్టీ కార్యకర్తలు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ ని కలిసి వినతి పత్రం అందించడం జరిగింది. జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి అక్కడ ఒక డ్రైవ్ ఏర్పాటు చేస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నాగేంద్ర , వెంకటేశ్వరరావు,కొల్లా శంకర్,వేముల మహేష్,పండుగ సూర్య ,రామకృష్ణ, శ్రీనివాస్,దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాలు: ప్రకృతిని పూజించే తెలంగాణ పండుగ



**కామారెడ్డి సెప్టెంబర్20(వార్తాప్రభ)** కామారెడ్డి టౌన్ లోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ ఈ వేడుకలను ప్రారంభించారు. ప్రకృతి సౌందర్యాన్ని, తెలంగాణ మహిళల సాంస్కృతిక జీవితాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగ విశిష్టతను ఆయన కొనియాడారు. విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు బతుకమ్మలను అలంకరించి, సంప్రదాయ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సంబరాల్లో పాల్గొన్నారు. అనంతరం బతుకమ్మలను కొలనులో నిమజ్జనం చేశారు.

# ఎడిటోరియల్

## దేశంలో భారీగా పెరుగుతున్న మిలియనీర్లు.. ఎంతలా అంటే?

దేశంలో మిలియనీర్ల సంఖ్య అంతకంతకూ పెరుగుతున్నారు. అది కూడా వేగంగా. ఎంతలా అంటే.. తాజాగా వెల్లడైన గణాంకాలే ఇందుకు నిదర్శనం. ఇంతకూ మిలియనీర్ అని ఎవరిని అంటారు. వారికి ఉండాల్సిన ఆస్తుల విలువ ఎంత? అంటే.. రూ.8.5కోట్లు. అంత సంపద ఉన్న కుటుంబాలు దేశంలో ఎన్ని ఉన్నాయి? నాలుగేళ్ల వ్యవధిలో ఇదెంత భారీగా పెరిగిందన్న విషయాన్ని చూస్తే.. సంపదను క్రియేట్ చేసే విషయంలో భారతీయుల దూకుడు ఇట్టే అర్థమవుతుంది. ఆసక్తికరమైన అంశం ఏమంటే.. అధికారికంగానే ఎదుగుదల ఇంతలా ఉంటే.. అనధికారికంగా ఇదెంతలా ఉంటుందో అంచనాకు అందదనే చెప్పాలి.తాజాగా మెర్సిడెజ్ బెంజ్ హురున్ ఇండియా వెల్త్ రిపోర్టు 2025లో ఈ ఆసక్తికర అంశాలు వెలుగు చూశాయి. దేశంలో మిలియనీర్ల కుటుంబాల సంఖ్య విపరీతమైన వేగంతో పెరుగుతోంది. ఎనిమిదేళ్ల క్రితం దేశంలో మిలియనీర్ల కుటుంబాల సంఖ్య 4.58 లక్షలు కాగా.. గడిచిన నాలుగేళ్లలో అందుకు భిన్నంగా 8.71 లక్షలకు పైనే కుటుంబాలు మిలియనీర్లుగా మారారు. 2017 – 2025 మధ్య మిలియనీర్ కుటుంబాల సంఖ్య ఏకంగా 445 శాతానికి పెరగటం విశేషంగా చెప్పాలి.మిలియనీర్ కుటుంబాల సంఖ్య ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో మహారాష్ట్ర నిలిస్తే.. టాప్ 10 రాష్ట్రాల్లో తెలంగాణ చోటు దక్కించుకోగా.. మరో తెలుగు రాష్ట్రమైన ఏపీకి మాత్రం చోటు దక్కలేదు. అదే సమయంలో దేశంలో అత్యధిక మిలియనీర్లు ఉన్న మహానగరంగా దేశ ఆర్థిక రాజధాని ముంబయి చోటు దక్కించుకుంది.మిలియనీర్ల సంఖ్యలో దూకుడు 2020 తర్వాతే పెరిగింది. 2019లో దేశంలో 3.39 లక్షల కుటుంబాలు ఉంటే.. 2020నాటికి 3.98 లక్షలకు చేరింది. 2022 తర్వాత నుంచి మిలియనీర్ల దూకుడు భారీగా పెరిగింది. 2022లో 5.37 లక్షలుగా ఉంటే.. ఆ తర్వాతి ఏడాది (2023)లో 6.31 లక్షలు.. 2024 నాటికి 7.41 లక్షలు.. 2025 నాటికి 8.71 లక్షలుగా చేరారు. మరింత కచ్చితంగా చెప్పాలంటే.. 8,71,700 కుటుంబాలుగా సర్వే వెల్లడించింది. కొవిడ్ తర్వాతనే తీసుకుంటే మిలియనీర్ల పెరుగుదలలో 455 శాతం నమోదు కావటం విశేషం.సర్వేలో కనిపించిన మరో ఆసక్తికర అంశం ఏమంటే మిలియనీర్ కుటుంబాలు అంటే గతంలో ముంబయి.. ఢిల్లీ లాంటి ప్రథమ శ్రేణి నగరాల్లోనే ఉండేవి. కానీ ఇప్పుడు అహ్మదాబాద్.. సూరత్.. విశాఖపట్నం.. జైపూర్.. లక్నో లాంటి టూటైర్ సిటీస్ లోనూ ఉండటం గమనార్హం.

# కార్మిక చట్టాలను కాలరాస్తున్న కార్పొరేషన్ అధికారులు

- కనీస వేతన చట్టాలను పట్టించుకోని నగరపాలక సంస్థ
- ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు, బుద్దె రాజా విమర్శ

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కార్మిక చట్టాలను కాపాడాల్సిన ప్రభుత్వాలే వాటిని కాలరాస్తున్నాయని, కనీస వేతన చట్టాల అమలు చేయాలని తీర్మానాలు చేసినా నగరపాలక సంస్థ మాత్రం చట్టాలను గాలికి వదిలేసిందని ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు విమర్శించారు. శనివారం ఉదయం రాజీవ్ గాంధీ పార్క్ లో జరిగిన కాంట్రాక్ట్ సెక్యూరిటీ గార్డ్స్ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనం 21 వేల రూపాయలకు తగ్గకుండా ఉండాలని అది ప్రతి కాంట్రాక్ట్ కార్మికునికి వర్తింపజేయాలని చట్టాలు చెబుతున్నప్పటికీ వాటిని నగరపాలక సంస్థ ఏమాత్రం అమలు చేయడం లేదని విమర్శించారు. టెండర్లు పిలిచేటప్పుడే వారికి ఇష్టం వచ్చిన ధరకు పిలవటం, టెండర్ పొందిన కాంట్రాక్టర్ అతనికి నచ్చినంత కార్మికునికి ఇవ్వటం ఇలా కార్మికుల శ్రమని దోచుకోవటం పరిపాటి అయిపోయిందని విమర్శించారు. ఏడవ వేతన చట్టం ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని తీర్మానించగా ప్రస్తుతం ఎనిమిదవ వేతన చట్టం కూడా రేపు మాపు కొత్త కనీస వేతనాలను ప్రకటించటం జరుగుతుందని కానీ నేటి వరకు ఏడవ వేతనం చట్టాన్ని అమలు చేయకపోవడం దారుణమని అన్నారు. నగరపాలక సంస్థలో తమకి ఇష్టం వచ్చినట్లుగా జరుగుతున్న టెండర్ల ప్రక్రియని నిలుపుదల చేసి కనీస వేతన చట్టం ప్రకారం పిలవాలని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించాల్సిన ఈఎస్ఐ, పిఎఫ్ కూడా కాంట్రాక్టర్లు



చెల్లించడం లేదని దీనిపై నగరపాలక సంస్థ ఏమాత్రం అజమాయిషీ చేయడం లేదని అన్నారు. కార్యక్రమంలో విజయవాడ మున్సిపల్ వర్కర్స్ నగర ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా, అధ్యక్షులు ఎస్వీఎస్ చలం, మినిస్ట్రీరియల్ ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు దారా రాంబాబు, సహాయ కార్యదర్శి తుపాకుల ప్రతాప్ పాల్గొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ సెక్యూరిటీ గార్డ్స్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ అధ్యక్షులుగా ఏ జోసెఫ్, ఉపాధ్యక్షులుగా ఎస్.కె రహీం, కార్యదర్శిగా వి. గణేష్, సహాయ కార్యదర్శిగా డి గురునాథం, కోశాధికారి గా యం గురవయ్య, కమిటీ సభ్యులుగా రాజేష్, ఆకేష్ తదితరులను కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.

# శరవేగంగా దసరా సరన్నవరాత్రుల వేడుకల ఏర్పాట్లు

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దసరా సరన్నవరాత్రుల వేడుకల ఏర్పాట్లలో ఎటువంటి లోపం ఉండరాదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. శనివారం ఉదయం తన పర్యటనలో భాగంగా కృష్ణవేణి ఘాట్, భవాని ఘాట్, పున్నమి ఘాట్, కెనాల్ రోడ్, వినాయకుని గుడి, వన్ టౌన్ ప్రాంతాలు పర్యటించి దసరా శరన్నవరాత్రుల వేడుకల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ప్రపంచ వ్యాప్తం గా వచ్చే అమ్మవారి భక్తులకు ఎటువంటి లోపం ఉండరాదని, విజయవాడ నగర పాలక సంస్థ వారు ఏర్పాటు చేసే వసతులను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భక్తులకు త్రాగునీటి సౌకర్యం ఏ పాయింట్ల వద్ద కల్పిస్తున్నారు క్యూలైన్ల వద్ద సౌకర్యాలు, పారిశుధ్య నిర్వహణ, ఉచిత చెప్పుల స్టాండ్, మరుగుదొడ్ల పాయింట్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కన్వేయర్ బెల్ట్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# రేపటి సోమవారం నుండేశ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠంలోదసరా శరన్నవరాత్రి మహోత్సవములు

**పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కరుమారి స్వామి వెల్లడి**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నెల 22 అనగా సోమవారం నుండే శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో దసరా ఉత్సవాలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కరుమారి స్వామి తెలిపారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని 58 వ,డివిజన్ పరిధిలోని, సి వి ఆర్ ఫ్లై ఓవర్ పక్క ఉన్న స్వయంభూ శ్రీదేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠం అన్ని హంగులతో దసరా ఉత్సవాలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కరుమారి స్వామి అక్కడ జరిగే పూజలు వివరాలు తెలిపారు.సోమవారం తొలిరోజు 22 న ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి శ్రీ శైలపుత్రి దేవి అలంకారంలో,23 న, ఆశ్వీయుజ శుద్ధ విదియ మంగళవారం శ్రీ బ్రహ్మచారిణి దేవి గా24 న, ఆశ్వీయుజ శుద్ధ తదియ బుధవారం శ్రీ చంద్రఘంట దేవి గా25 న ఆశ్వీయుజ శుద్ధ చవితి గురువారం శ్రీ కూష్మాండ దేవి అలంకారంలో అమ్మవారు



దర్శన ఇస్తారని ఆయన తెలిపారు. అలాగే26న ఆశ్వీయుజ శుద్ధ చవితి శుక్రవారం శ్రీ స్కందమాత దేవి గా,27 న,ఆశ్వీయుజ శుద్ధ పంచమి శనివారం శ్రీ కాత్యాయని దేవి గా,28 న,ఆశ్వీయుజ శుద్ధ షష్ఠి ఆదివారంశ్రీ కాళరాత్రి దేవి గా దర్శన ఇవ్వనున్నారని కరుమారి స్వామి తెలిపారు. అంతేగాక 29 న, ఆశ్వీయుజ శుద్ధ సప్తమి సోమవారం శ్రీకాళరాత్రి దేవి గా..30 న,ఆశ్వీయుజ శుద్ధ అష్టమి మంగళవారం శ్రీ మహాగౌరీ దేవి గా.... అక్టోబర్1 న,ఆశ్వీయుజ శుద్ధ నవమి బుధవారం శ్రీ సర్వసిద్ధి దేవి గా ,అక్టోబర్ 2 న, ఆశ్వీయుజ శుద్ధ దశమి గురువారం శ్రీ మహా ప్రత్యంగిరా దేవి అలంకారంలో అమ్మవారు దర్శనం ఇస్తారని శ్రీశ్రీశ్రీ కరుమారి స్వామి వివరించారు. దసరా ఉత్సవాల్లో అమ్మవారిని దర్శించుకున్న వారు సకల సంపదలతో కళకళలాడుతూ ప్రతి ఒక్కరూ ఉంటారని.ఆయన తెలిపారు.

# సాంస్కృతికోత్సవాల్లో కెబిఎన్ విద్యార్థుల ప్రతిభ



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబరు 20:(వార్తా ప్రభ ప్రతినిధి)**పిబి సిద్ధార్థ కళాశాల, మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో 18, 19 తేదీల్లో నిర్వహించిన 'దసరా సాంస్కృతికోత్సవా'ల్లో తమ కళాశాల విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచి అనేక బహుమతులు గెల్చుకున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. శనివారం కళాశాలలో నిర్వహించిన అభినందన సభలో ఆమె మాట్లాడుతూ బహుమతులు గెల్చుకున్న విద్యార్థులను అభినందించారు. రీల్స్ విభాగంలో ప్రథమ, క్లాసిక్ డాన్స్ లో ద్వితీయ, ఫోక్ డ్యాన్స్ లో తృతీయ, ఫ్లాష్ మాబ్ లో ద్వితీయ, వెస్ట్రన్ డ్యాన్స్ లో ద్వితీయ, కోలాటంలో తృతీయ బహుమతులు గెల్చుకున్నట్లు చెప్పారు. సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాసు మాట్లాడుతూ కళాశాల డ్రమటిక్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ కళారూపాల్లో ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. డ్రమిటక్ అసోసియేషన్ కన్వీనర్ డాక్టర్ కె.రామకృష్ణ, మెంబర్ పి.స్వప్నలను అభినందించారు. హిందూ హై స్కూల్స్ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్, బీఈడీ కాలేజీ కార్యదర్శి మాజేటి సతీష్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో నందీశ్వర స్వామి వారికి అభిషేకాలు





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్నశ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో నందీశ్వర స్వామి వారికి బహుళ త్రయోదశి ప్రదో:షకాలంలో పంచామృత అభిషేకాలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్యేశ్వర శాస్త్రి, సహా అర్చకులు చింతలపాటి నాగ వెంకట పవన్ కుమార్ శర్మ లు తెలిపారు. స్వామివారికి పంచామృతాలు వివిధ రకాల పండ్ల రసాలతో విభూది వంటి వాటితో అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందీశ్వర స్వామి వారికి ఈ అభిషేకాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని శనివారం సాయంత్రం ప్రదో:షకాలంలో మాస శివరాత్రి పురస్కరించుకొని స్వామివారికి విభూది తో అభిషేకం, తదనంతరం తీర్థప్రసాదాలను భక్తులకు ఆలయ కమిటీ వారిచే ఇవ్వబడుందని అన్నారు, ప్రతి నెల అమావాస్యకి అమ్మవారి చండీ హెూమ కార్యక్రమం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామి వారి కృప కటాక్షాలను తీర్థ ప్రసాదాలు స్వీకరించారు,

# విజయవాడ ఉత్సవ్ 2025 - దసరా శోభకు గ్లోబల్ మెరుపు

**జనసేన పార్టీ నాయకురాలు తిరుపతి అనూష**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 20 : (వార్తా ప్రభ ప్రతినిధి)**నగరంలో తొలిసారిగా ప్రపంచ స్థాయి సాంస్కృతిక వేడుకలకు వేదికగా సిద్ధమైందని జనసేన పార్టీ నాయకురాలు తిరుపతి అనూష అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ టూరిజం సహకారంతో సొసైటీ ఫర్ వైబ్రంట్ విజయవాడ, శ్రేయాస్ మీడియా సంయుక్తంగా నిర్వహిస్తున్న "విజయవాడ ఉత్సవ్ 2025" ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు 11 రోజులపాటు జరగనుంది. వన్ సిటీ %–% వన్ సెలెబ్రేషన్స్ భావనతో రూపుదిద్దుకున్న ఈ ఉత్సవం దేశంలోనే అతిపెద్ద కాన్సర్ట్ మారథాన్గా ప్రత్యేకత సంతరించుకోనుందన్నారు. ఉత్సవం విజయవాడ ఎక్స్పో%–%గొల్లపూడి, పున్నమిఘాట్, తుమ్మలపల్లి కళాక్షేత్రం, ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత%–%నృత్య కళాశాల వేదికలపై అద్భుతమైన సాంస్కృతిక ప్రదర్శనలతో సాగనుందని తెలిపారు.

ఇప్పటికే జరిగిన కర్టెన్ రైజర్లో లోగో, ప్రోమో వీడియో, అధికారిక వెబ్సైట్, సోషల్ మీడియా హ్యాండిల్స్ ఆవిష్కరించగా, ప్రజా ప్రతినిధులు, సినీ ప్రముఖులు పాల్గొని ఉత్సవానికి తమ మద్దతు తెలిపారు. దసరా %–% ఆధునిక వినోదం కలయిక దసరా మహోత్సవ పవిత్రతను ఆధునిక వినోదంతో మేళవించి విజయవాడను "దక్షిణ భారత సాంస్కృతిక రాజధాని"గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ఈ ఉత్సవాన్ని రూపకల్పన చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కృష్ణా నది తీరప్రాంతం అద్భుత అలంకరణలతో కళకళలాడనుందన్నారు. డ్రోన్ షోలు, వాటర్ స్పోర్ట్స్, ఫుడ్ ఫెస్టివల్స్, ఫ్లీ మార్కెట్లు, నృత్య%–%సంగీత కచేరీలు నగరానికి కొత్త ఊపునిస్తాయని వారు పేర్కొన్నారు. ప్రధాన ఆకర్షణలు 11 రోజులపాటు జరిగే కాన్సర్ట్ మారథాన్లో సంగీత దర్శకుడు మణిశర్మ, ఆర్.పి. పట్నాయక్, గాయకులు కార్తీక్, సునీత, గీతా మాధురి, రామ్ మిర్యాల, బృందాలుగా క్యాప్రిసియో, జామ్ జంక్షన్ తదితరులు పాటల మాధుర్యాన్ని పంచుకోనున్నారని తెలియజేశారు. పున్నమిఘాట్ వేదికపై మూన్లైట్ సింఫనీ, అభిజిత్ నాయర్, సందీప్ నారాయణ్ ప్రత్యేక ప్రదర్శనలు ఇవ్వనున్నారని తెలిపారు. తుమ్మలపల్లి కళాక్షేత్రం, ఘంటసాల సంగీత%–%నృత్య కళాశాల వేదికలపై ప్రతిరోజు నాటకాలు, నాటికలు ప్రదర్శించబడతాయన్నారు. పౌరాణిక, సాంఘిక, ఆధునిక అంశాలతో రూపొందిన ఈ నాటకాలు ప్రేక్షకులను కొత్త అనుభూతికి కల్పిస్తాయని తెలిపారు. "డ్రోన్ ఫెస్ట్ 2025" ప్రత్యేక ఆకర్షణగా కృష్ణానదిపై లేజర్, ఫైర్వర్క్తో కూడిన డ్రోన్ ప్రదర్శనలు 11 రోజులపాటు జరుగుతాయన్నారు. కుటుంబాల కోసం డాండియా, వాటర్ స్పోర్ట్స్, ఫుడ్ కోర్ట్స్, ఫ్లీ మార్కెట్లు, లైవ్ బ్యాండ్స్ కూడా ఏర్పాటు జరుగుతున్నారని తెలిపారు. సిటీ వైడ్ ఈవెంట్స్లో భాగంగా ఎం.జి. రోడ్పై మెగా కార్నివల్ వాక్, "మిస్ విజయవాడ", "విజయవాడ ఐడల్", "అగ్ని అవార్డ్స్", "సోషల్ మీడియా అవార్డ్స్", అక్టోబర్ 2న స్వచ్ఛథాన్ మారథాన్, హెలికాప్టర్ రైడ్స్ వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గొల్లపూడిలో భారీ ఎగ్జిబిషన్, గ్లోబల్ విలేజ్ అనుభవాలు, సినీ ఈవెంట్స్, బ్రాండ్ యాక్టివేషన్లు ఉత్సవ వైభవాన్ని మరింత పెంచుతాయన్నారు.

# సుజనా ఫౌండేషన్ , రౌండ్ టేబుల్ ఇండియా మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సుజనా ఫౌండేషన్, రౌండ్ టేబుల్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో కేదారేశ్వర పేట, వీ ఎం సీ కళ్యాణ మండపంలో శనివారం నిర్వహించిన మెగా వైద్య శిబిరం లో 550 మందికి పైగా పేదలకు ఉచిత వైద్య సేవలందించారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో, సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో , స్వచ్ఛంద సేవల సహకారం తో పశ్చిమ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే. సుజనా ఫౌండేషన్ తరపున పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, రౌండ్ టేబుల్ ఇండియా తరపున చైర్మన్ కాట్రగడ్డ బాబు ఈ క్యాంప్ నిర్వహణను పర్యవేక్షించారు. మధ్యాహ్నం వరకు జరిగిన ఈ శిబిరంలో పశ్చిమ లోని వివిధ ప్రాంతాలలోని ప్రజలు 550 మంది హాజరై వైద్య సేవలు పొందారు.ఈ మెడికల్ క్యాంపు లో జనరల్ ఫిజిషియన్, గైనకాలజీ, కంటి పరీక్షలు, దంత పరీక్షలు, ఫిజియోథెరపీ, ఆయుర్వేద చికిత్సలకు వైద్యులు సేవలందించి ఉచితంగా మందులను అందజేశారు. వైద్య శిబిరానికి సహకరించిన వైద్యులను, రౌండ్ టేబుల్ ఇండియా వారిని ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ అభినందించారు. రౌండ్ టేబుల్ ఇండియా ద్వారా , సామాజిక బాధ్యతగా సమాజ సంక్షేమం కోసం విద్య, వైద్య రంగాలకు తమ సంస్థ నిధులను కేటాయిస్తుందని స్వచ్ఛంద సంస్థలతో కలిసి సేవలందిస్తున్నామని రౌండ్ టేబుల్ ఇండియా చైర్మన్ కాట్రగడ్డ బాబు తెలిపారు.ఈ శిబిరంలో రౌండ్ టేబుల్ ఇండియా చైర్మన్ కాట్రగడ్డ మోహన్ , కార్యదర్శులు ఆదిత్య, మౌనిక, శృతి, ఓమేగా అను మై బేబీ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ మౌనిక, ఆంధ్రా హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కామినేని అచ్యుత బాబు బృందం,దుహిత మల్టీస్పెషల్టి డెంటల్ డాక్టర్ మహేశ్వరి, పిల్లైయర్ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ గ్రంధి సత్య ప్రశాంత్, డాక్టర్ కేదారి, మ్యాక్సీవిజన్ కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ భార్గవ్, మేనేజర్ రామాంజనేయులు, సుజనా ఫౌండేషన్ హెల్త్ కోఆర్డినేటర్ బొమ్మ కంటి వెంకట రమణ, అమ్మ హాస్పిటల్స్ గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీలక్ష్మి, ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది రియాజ్ సుల్తానా, మోహనలక్ష్మి, చింతా సృజన్ (బాబీ) సీ ఓ విజయ భవాని, సుజనా మిత్రా కోఆర్డినేటర్ లక్ష్మీ ప్రసన్న 34 వ డివిజన్ జనసేన అధ్యక్షులు ఆకుల రవిశంకర్, బాయన హే రంభ కుమార్,కూటమి నేతలు, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# ఉన్న దానిలో తృప్తి



లేని దాని కోసము
వద్దోయ్! ఆరాటము
కల్గిన దానిలోనే
ఉందోయ్! సంతోషము
గొప్పలకై అప్పులు
ఎప్పుడు చేయరాదు
బ్రతుకులోన తిప్పలు
కొనితెచ్చుకోరాదుజి
బీదలకు చేయూత
చేయాలి ఒక్కింత
కన్నోళ్ల విషయంలో
మరువవద్దు బాధ్యత
అనాథుల సేవలో
దీవెనలే అమితము
మహాత్ముల త్రోవలో
దొరుకును ఆదర్శము

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు, 9966414580

## కొత్తపేట షేక్ రాజా సాహెబ్ మినీ జనరల్ ఆసుపత్రిలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమ ప్రతిజ్ఞ



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** షేక్ రాజా సాహెబ్ మినీ జనరల్ ఆసుపత్రిలో శనివారం ఉదయం స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతినెలా మూడో శనివారం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే....ఈ కార్యక్రమం డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత మరియు స్వస్థనారి సశక్తే పరివార్అభియాన్ జాతీయ ప్రోగ్రాం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే 22 న, సోమవారం నాడు షేక్ రాజా హాస్పిటల్ నందు మెగా హెల్త్ క్యాంపు నిర్వహించటం జరుగుతుందని ప్రజలు ఈ హెల్త్ క్యాంపు ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ స్రవంతి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో షేక్ రాజా వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవాడ ఉత్సవ ఘనత చాటుతూ భారీగా బైక్ ర్యాలీ



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని42 వ డివిజన్ పరిధిలో శనివారం విజయవాడ ఉత్సవ్ ఘనత చాటుతూ భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా ఈ వేడుకలు ఘనత చాటడమే కాకుండా కార్యక్రమం ప్రాధాన్యత వివరిస్తూ విజయవంతంగా భారీ ర్యాలీ ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లి విజయవాడ వైభవాన్ని ప్రపంచ దేశాల చాటే విధంగా కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. శివాలయం సెంటర్ నుండి డివిజనులో ర్యాలీ నిర్వహించారు. అనంతరం హౌసింగ్ బోర్డు కాలనీలోని రామాలయంలో విజయవాడ ఉత్సవ్ కార్యక్రమం విజయవంతం కావాలని పూజా కార్యక్రమాలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు యేదుపాటి రామయ్య, పత్తి నాగేశ్వరరావులతో పాటుగా నెలకుర్తి వెంకటరావు, పచ్చవ మల్లికార్జున, కేసిన రమేష్ ఆలీ, స్రవంతి,, కాకొల్లు సురేష్, మొవ్వ విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఓ పక్క వ్యర్థాల కాలుష్యంపై తెదేపా ఎమ్మెల్యే అసెంబ్లీలో రేపిన మంటలు ఆర్పే మార్గం ఏదీ...?

● రాజధాని పరిధిలో ఉన్న రూరల్ ఏరియాని కలుషిత కోరలనుండి కాపాడే నాథుడెవవరు..? ● విజయవాడ నగరంలోని చెత్త నియోజకవర్గ పరిధి దాటించి డంపింగ్ ● పశ్చిమ, సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని చెత్త మైలవరం నియోజకవర్గ పరిధిలో డంపింగ్ ● బుడమేరు గట్టంతా చెత్తతో డంపింగ్ మయమే ● దుర్గంధం, దోమలు, ఈగలతో స్థానికులు బెంబేలెత్తుతున్న వైనం

(యేమినేని వెంకట రమణ)

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ విజయవాడ వినడానికి బాగానే ఉంటుంది, కేంద్ర ప్రభుత్వ అవార్డు దక్కిందని విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు వేడుకలు చేసుకోవడం కూడా బాగానే ఉంది. మీకు అవార్డులు రావాలంటే మేము ఆసుపత్రిలో చేరాలా... అంటూ విజయవాడ రూరల్ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే తెల్లారకముందే రోడ్డుపైకి వచ్చి విజయవాడ నగరాన్ని పారిశుద్ధ్య నిర్వహణ విషయంలో సిబ్బంది ని పరుగులు తీయిస్తున్న పాపం మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ తన సిబ్బంది చేస్తున్న దారుణానికి జవాబుదారీ కావాల్సి వస్తోందని ప్రజలు అంటున్నారు. ఇటు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని, అటు సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని చెత్తా చెందారు అంతా వై వి ఆర్ సర్కిల్ కి కూతవేటు దూరంలో ఉన్న బుడమేరు గట్టుపై డంపింగ్ చేస్తున్నారు. సి ఎన్ జి గ్యాస్ కంపెనీ వెనుక వేలాది టన్నుల చెత్త డంపింగ్ చేస్తున్నారు. ఈ డంపింగ్ ఏరియా మైలవరం నియోజకవర్గ పరిధిలోకి రావడంతో దీని గురించి మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు దృష్టి పెట్టడంలేదు. వాతావరణం కాలుష్యం వల్ల స్థానిక పోతిన చిన్నా నగర్ ప్రాంతంలో ఉన్న అస్త్ర అపార్ట్మెంట్ నివాసులు ,విఘ్నేష్ హైట్స్ వాసులు,అలాగే అమరావతి హైట్స్ నివాసుల ముక్కు పుటాలు అదిరేలా కుళ్ళు కంపు భరించాల్సి వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే లేవనెత్తిన కాలుష్య నివారణ చర్యల అంశం ఏకంగా రాష్ట్ర ప్రభుత్వంని ఇరకాటంలో పెట్టినట్టుంది. ఇదే ప్రశ్న



ప్రతిపక్షాలు పండుగ చేసుకునేలా ఉంది. ఏకంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గుండెల్లో బాణం గుచ్చినట్టు ఐయ్యింది. విశాఖపట్నంలో రాంకీ పరిశ్రమ నుంచి వస్తున్న ఫార్మావ్యర్థాలను నేరుగా సముద్రంలోకి వదిలేస్తున్నారని పీసీబీ చైర్మనేచెప్పారు. ఇలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలిచ్చినాచర్యలు తీసుకోవడం లేదు. ఆ కంపెనీ యజ మాని వైసీపీ ఎంపీ అయోధ్యరామిరెడ్డి ఏస్థాయిలో ప్రభావితం చేస్తున్నారో తెలియడంలేదు. ఇప్పటికైనా పవన్ కల్యాణ్ పట్టించుకునిపీసీబీ అధికారులు పనిచేసే విధంగా గట్టిగామందలించాలి' అని బొండా అన్నారు. దీనిపైపవన్ కల్యాణ్ సభలోనే గట్టిగా, వివరంగాసమాధానమిచ్చారు. అప్పటికప్పుడే ఆరా...పి.కృష్ణయ్య రిటైర్డ్ ఐఏఎస్ అధికారి. ఆయన సీఎం



చంద్రబాబుకు సన్నిహితుడిగా, సౌమ్యుడిగా,వివాదరహితుడిగా పేరుంది. నిబంధన ఇంకోవైపు.. అసెంబ్లీలోఉమా వ్యాఖ్యలు,సీఎం పవన్తో పీ.పీసీబీ అధికారులస్ట్రీస్ వ్యవహారంలోఈ మొత్తం అంశాకార్యాలయం (సీఎసీఎంవో అధికారువివరాలు తీసుకునికెళ్లినట్లు సమాచాకూడా అన్ని వివరాలుఅందజేసే వరకూ అన్ని శాఖల అధికారులు పరుగులు పెట్టారు. ఇక్కడ ఒక్క విషయం గ్రహించాలి."" కిలోసిన్ దీపం బుడ్డి ఇల్లంతా వెలుగునిస్తుంది. అదే దీపంబుడ్డి తన ముడ్డి కింద చీకటిని పాలద్రోలలేదు."" అనే చందంగా పశ్చిమ, సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని శానిటరీ సిబ్బంది చేస్తున్న పనితీరుపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని,ఈ డంపింగ్ పనులపై దృష్టి పెట్టి స్థానికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని పోతిన చిన్నా నగర్ వాసులు కోరుతున్నారు.

## గ్రామాల్లో ఎన్ ఎస్ ఎస్ విస్తృత సేవలు

**- తొమ్మిది గ్రామాల్లో వర్సిటీ విద్యార్థులు**
**- తొమ్మిది విభాగాలతో కార్యక్రమాలు**



**మచిలీపట్నం సెప్టెంబరు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ విభాగం విద్యార్థుల సేవాకార్యక్రమాలు తో గ్రామాలు కొత్త కళలు సంతరించుకున్నాయి. ఉపకులపతి ఆచార్య కె రాంజీ ఆదేశాలు మేరకు స్వర్ణాంధ్రా... స్వచ్ఛాంధ్రా...కార్యక్రమంలో భాగంగా శనివారం మచిలీపట్నం రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో వర్సిటీ విద్యార్థులు పలు కార్యక్రమాలు నిర్వహించారు. తొలిదశలో ఎంపిక చేసిన తొమ్మిది గ్రామాల్లో తొమ్మిది ఎన్ ఎస్ ఎస్ యూనిట్లు ఆధ్వర్యములో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కోన, పల్లె తుమ్మల పాలెం, పాతేరు, పోలటితిప్ప, రుద్రవరం, గుండు పాలెం, సీతారామ పురం గ్రామాల తో పాటు శారదానగర్ ప్రాంతములో ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు పలు రకాల కార్యక్రమాలు నిర్వహించారు. సామాజిక మాధ్యమాల ద్వారా ఆర్థిక లావాదేవీలు నిర్వహణ, పచ్చదనం – పరిశుభ్రత, మొక్కలు పెంపకం, విద్య యొక్క అవశ్యకత తెలియచేయడం తో పాటు తో విద్యార్థులు, గ్రామస్థులు తో కలిసి ర్యాలీ లు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎన్ ఎస్ ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం శ్రావణి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డా.రవి, డా. కవిత, డా.శాంతి కృపా, డా. శేష రెడ్డి, డా. దుర్గా ప్రసాద్, డా. సల్మా, పిడి గోపి. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని మొక్కలే మన భవితకు ఆధారం జిల్లా ఎస్పీ వి .విద్యాసాగర్ నాయుడు.



**మచిలీపట్నం సెప్టెంబరు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**"స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర" కార్యక్రమంలో భాగంగా కృష్ణా జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు స్వయంగా మొక్కను నాటారు. పర్యావరణ పరిరక్షణ, హరితహారం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పచ్చని వాతావరణం కారణంగా కలిగే ప్రయోజనాలు, భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన పర్యావరణాన్ని అందించడం కోసం ప్రతి ఒక్కరూ చెట్లు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా అత్యంత ముఖ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి.నాయుడు , అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ సత్యనారాయణ , గన్నవరం డిఎస్పి శ్రీనివాసరావు , ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ త్రికోటేశ్వరలో ముందస్తు విజయదశమి వేడుకలు

**అలరించిన విద్యార్థుల వేషధారణ,నృత్య ప్రదర్శన**



**చేజర్ల సెప్టెంబర్ 20 (వార్తాప్రభ)** విజయదశమి సందర్భంగా ఆదురుపల్లిలోని శ్రీత్రికోటేశ్వర విద్యాలయంలో దశరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. దుర్గామాత ప్రతిమ అలంకరణ మహిషాసుర వధ రామాయణ దృశ్యరూపం చివరగా రావణాసుర దహనం కార్య క్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థినులు నవ దుర్గా వేషధారణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ వేడుకలలో పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మీనరసారెడ్డి డైరెక్టర్ సుధాకర్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు కృష్ణ చైతన్య మాట్లాడుతూ చెడు మీద మంచి గెలిచిన తీరుకు ప్రతీకగా విజయదశమి పండుగ జరుపుకుం

## విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలి

**ఆధ్యాత్మిక ఆటవిడుపు కేంద్రంగా పవిత్ర సంఘం జిల్లా స్థాయి స్కేటింగ్ పోటీలు ప్రారంభించిన జంపాల సీతారామయ్య మరియు చెన్నుబోయిన చిట్టిబాబు**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 20(వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నంలోని పవిత్ర సంఘం ఆధ్యాత్మిక కేంద్రంగా ఒకవైపు ఆటవిడుపు కేంద్రంగా ప్రత్యేకతను సంతరించుకుందని తెలిపారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య. శనివారం నాడు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి స్కేటింగ్ పోటీలను కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు తో కలిసి ప్రారంభించారు జంపాల సీతారామయ్య. జెండా ఊపి స్కేటింగ్ పోటీలను ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక మంచి సంకల్పాలతో నదుల అనుసంధానం చేసి పవిత్ర సంగమాన్ని ఏర్పాటు చేశారని, ఈరోజు అందరికీ ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా మరియు ఆటవిడుపు కు అనువుగా మారిందని తెలిపారు. చదువుతోపాటు క్రీడలు ప్రాధాన్యత కల్పించాలని, క్రీడలతో పిల్లల్లో మానసిక శారీరక వికాసం ఏర్పడుతుందని అన్నారు.కొండపల్లి



మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు మాట్లాడుతూ జిల్లాస్థాయి పోటీలు నిర్వహించిన స్కేటింగ్ కోచ్ రామకృష్ణ అతని టీం ను అభినందించారు. కొండపల్లి మున్సిపాలిటీ తరఫున ఎలాంటి సహాయ సహకారాలు కావాల్సిన అందిస్తామని తెలిపారు. పిల్లలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని స్కేటింగ్ లాంటి క్రీడలతో శారీరక దృఢత్వం ఏర్పడుతుందని అన్నారు. స్కేటింగ్ కోచ్ రామకృష్ణ మాట్లాడుతూ 11 సంవత్సరాలు, 14 సంవత్సరాలు, 17 సంవత్సరాలు, 19 సంవత్సరాలు నాలుగు విభాగాలు, రెండు దశలలో పోటీలు నిర్వహించి విజేతులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని అన్నారు. ప్రతి విభాగంలో మొదటి ద్వితీయ తృతీయ విజేతలను బాలురు మరియు బాలికలను వేరువేరుగా ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ పోటీలలో ఉమ్మడి జిల్లా నుండి వివిధ పాఠశాలలకు చెందిన స్కేటింగ్ క్రీడాకారులు తమ ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ సెక్రటరీ టి లత, ఎల్ దుర్గా, ఉమ్మడి కృష్ణ డిస్ట్రిక్ట్ కోచ్ లు, టిడిపి నాయకులు పులి దాస్, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాధ్యతను అర్థం చేసుకోండి.. అమలుపరచండి.. అమ్మ దయ పొందండి..

**- గూగుల్ మ్యాప్స్ సహాయంతో విధుల నిర్వహణపై అధికారులకు కలెక్టర్ లక్ష్మీశ వివరణ - దసరా మహోత్సవాల్లో బాధ్యతగా విధులు నిర్వహించండి..- జిల్లా యంత్రాంగానికి కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు - సామాన్య భక్తులకు సంతృప్తికరంగా అమ్మ దర్శనం లభించేలా చూడటం మన బాధ్యత - పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన కలెక్టర్, పోలీస్ కమిషనర్**




**విజయవాడ, సెప్టెంబరు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దసరా మహోత్సవాల విధుల నిర్వహణలో ముందుగా అప్పగించిన బాధ్యతలను సరైన విధంగా అర్థంచేసుకొని క్షేత్రస్థాయిలో అమలుచేయడం ద్వారా సామాన్య ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సేవలందించి.. అమ్మ దయ పొందాలని.. అప్పుడే విధుల నిర్వహణకు సార్థకత లభిస్తుందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శనివారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో దసరా మహోత్సవాల విధుల నిర్వహణపై జిల్లా అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి సెక్టార్ లోను జిల్లా అధికారులు, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, వైద్య ఆరోగ్యం, వీఎంసీ.. ఇలా వివిధ శాఖల సిబ్బంది మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి అధికారికి ఆ సెక్టార్ గురించి స్పష్టమైన అవగాహన ఉండాలని చెప్పారు. ఆయా సెక్టార్లలో ఎలాంటి ఇబ్బంది వచ్చినా తక్షణమే స్పందించి కమాండ్ కంట్రోల్ కేంద్రానికి సమాచారమివ్వాలని.. యుద్ధప్రాతిపదికన సమస్య పరిష్కారానికి చొరవచూపాలన్నారు. ఈ మొత్తం ప్రక్రియలో సమన్వయం పరంగా ఇబ్బందిలేకుండా చూసుకోవాలన్నారు. అయిదు నిమిషాల ముందే డ్యూటీ పాయింట్కు చేరుకొని ముందు షిఫ్ట్ ఆఫీసర్ను రిలీవ్ చేయాలన్నారు. ఆయా సెక్టార్లపై సెక్టార్ ఇన్ఛార్జ్లకు, సిబ్బందికి స్పష్టమైన మైండ్ మ్యాప్తో అవగాహన కలిగి ఉండాలన్నారు. ముందు జాగ్రత్తగా అత్యవసర ప్రణాళికను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఆయా సెక్టార్లలో అనుమానాస్పద, ఉత్సవాలకు విఘాతం కలిగించే పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. వృద్ధులు, మహిళలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శనం లభించేలా అందుబాటులో ఉన్న అన్ని వనరులను ఉపయోగించుకునేలా చూడాలన్నారు. వారికి అవసరమైన సహాయసహకారాలు అందించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

**36 సెక్టార్ ఇన్ఛార్జులు, సిబ్బంది దృష్టిసారించాల్సిన అంశాలు:**సెక్టార్ బాధ్యతలు చూస్తున్న ఇన్ఛార్జులు, సిబ్బంది ముఖ్యంగా భక్తుల భద్రత, సురక్షిత తాగునీరు, శుభ్రమైన ఆహారం, ఆహ్లాదకర పరిసరాలు, సురక్షిత క్యూలైన్లు, మహిళల భద్రత, చిన్నారుల భద్రత, సూచిక బోర్డులు, సమాచార బోర్డులు, పబ్లిక్ అనౌన్స్మెంట్, మతసామరస్యాన్ని ప్రోత్సహించడం వంటివాటిపై దృష్టిసారించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ఎప్పటికప్పుడు భక్తులతో మాట్లాడి సౌకర్యాలపై ఫీడ్బ్యాక్



తీసుకోవాలని.. వారి ఫీడ్బ్యాక్ ఆధారంగా ఏవైనా సరిదిద్దుకోవాల్సిన అంశాలు ఉంటే వెంటనే చక్కదిద్దాలన్నారు. ప్రతి సెక్టార్కూ ఆ ప్రాంత పరిస్థితుల ఆధారంగా ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఎక్కడా ట్రాఫిక్ జామ్ కాకుండా భక్తులకు ఇబ్బందిలేకుండా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. మైకు, ఫీడ్బ్యాక్ క్యూఆర్ కోడ్, అత్యవసర ఫోన్ నంబర్లు, పార్కింగ్ స్థలాల జాబితా, వీఐపీ బోర్డింగ్ ప్రాంతాల జాబితాలను సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. భక్తుల క్షేమం, భద్రత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సీపీ ఎస్వీ రాజశేఖరబాబు సూచనలు చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా సమష్టిగా పనిచేయాల్సిన అవసరముందని సీపీ రాజశేఖరబాబు పేర్కొన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, ఆర్డీవోలు కావూరి చైతన్య, కె.బాలకృష్ణ, కె.మాధురి తదితరులు పాల్గొన్నారు.

## బూడిద టెండర్ తో స్థానికులకు నష్టం

**అక్కల రామ్మోహన్రావు (గాంధీ)**



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 20 (వార్తా ప్రభ ప్రతినిధి):** బూడిద టెండర్ ను వెంటనే రద్దు చేయాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల రామమోహనరావు (గాంధీ) డిమాండ్ చేశారు. బూడిద టెండర్ కు వ్యతిరేకంగా స్థానిక లారీ ఓనర్స్, డ్రైవర్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షల శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. బూడిద టెండర్ ప్రక్రియ వల్ల సుమారు 500 మంది లారీ ఓనర్లు, డ్రైవర్లు ఉపాధి కోల్పోతున్నారని చెప్పారు. లోకల్ ప్రయారిటీలో బూడిద ఉచితంగా ఇవ్వాలని కోరారు. లారీ ఓనర్లు, డ్రైవర్లకు జనసేన పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు బొలియశెట్టి శ్రీకాంత్, చెరుకుమల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెరుమాళ్ళపాడులో స్వస్థ నారీ స్వసక్త పరివార్ అభియాన్




**చేజర్ల సెప్టెంబరు 20 (వార్తాప్రభ)** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చేజర్ల పరిధిలోని పెరుమాళ్ళపాడు గ్రామంలో స్వస్థ నారీ స్వసక్త పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.స్థానిక వైద్య అధికారి డాక్టర్ టి.అంశుధర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మెరుగైన వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. మహిళలు పిల్లల శ్రేయస్సు కోసం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నా రు.మహిళలు పలు వ్యాధులకు సంబంధించిన స్క్రీనింగ్ చేసుకోవచ్చున్నారు.మహిళలు ఆరోగ్య సంరక్షణను మెరుగు పర్చడం మరింత మెరుగైన వైద్య సేవలు అందించి వారి కుటుంబాలను బలోపేతం చేయడం ఈ ప్రోగ్రామ్ ముఖ్య ఉద్దేశం అన్నారు.అదేవిధంగా మహిళలు ఆరోగ్య కేంద్రాల్లో సేవలు పొందవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి.హెచ్.యన్. జి.నవమణి ఎంఎల్ హెచ్పిలు మరియు ఎంపిహెచ్ఏ మరియు ఆశాలు అలాగే 104 సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీస్త్రీలు కిషోరీ బాలికలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జనహృదయ నేత , ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత ఇరిగినేని - దారపనేని చంద్రశేఖర్





**కనిగిరి సెప్టెంబర్ 20 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి మాజీ శాసనసభ్యులు స్వర్గీయ ఇరిగినేని తిరుపతి నాయుడు 87వ జయంతి సందర్భంగా కనిగిరి నియోజకవర్గ టిడిపి నాయకులు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం రాజకీయాలలో మకుటం లేని మహారాజుగా, పేదల పాలిటి పెన్నిధి గా, నియోజకవర్గ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన ఏకైక వ్యక్తి, నీతికి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం మా పెద్దాయన ఇరిగినేని అని దారపనేని పేర్కొన్నారు. తూర్పు కోడిగుడ్లపాడు సీనియర్ టిడిపి నాయకులు,మాజీ ఎంపీటీసీ సభ్యులు చెనికల పెదమాల కొండయ్య, తూర్పు కోడిగుడ్లపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు నూతంగి నారాయణ, నూతంగి నరసింహారావు, గుర్రం రామసుబ్బారావు, చెనికల చిన్న మాల కొండయ్య, నాగేశ్వరరావు, గోగుల వెంకటేశ్వర్లు, బొడ్డు సుధాకర్, రవి తదితరులు ఘనంగా పెద్దాయన ఇరిగినేని కి ఘనంగా నివాళు లర్పించిన వారిలో ఉన్నారు.

## చిత్తలూరు పిహెచ్సిలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్






**చేజర్ల సెప్టెంబరు 20 (వార్తాప్రభ)** చిత్తలూరు పి.హెచ్.సి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్థానిక వైద్యాధికారులు డాక్టర్ నవీన్ డాక్టర్ నరసింహారావు డాక్టర్ షేక్ మెహతాబ్ ఆధ్వర్యంలో శనివారం స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన ప్రతిష్టాత్మకమైన ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం మహిళలు వ్యాధుల బారిన పడకుండా పలు వ్యాధులకు సంబంధించి హెల్త్ క్లీనింగ్ చేసుకోవాలని సూచించారు. మహిళలు ఆరోగ్యవంతంగా జీవించడమే దీని యొక్క ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంగా ఈ కార్యక్రమం పనిచేస్తుందని తెలియజేశారు. మహిళల కుటుంబాలు ఆరోగ్యంగా ఉండేందుకు ఆరోగ్య కేంద్రాలలో సేవలు పొందవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ పీహెచ్ఎన్ ఎంఎల్ హెచ్పి లు ఏఎన్ఎం ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు ఆసుపత్రి సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## విశ్వ బ్రాహ్మణులు ఆర్థిక పురోభివృద్ధి చెందాలి



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 20 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండప ల్లిలోని విశ్వకర్మ దేవాలయాన్ని విశ్వ బ్రాహ్మణ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ శనివారం సందర్శించారు. రాష్ట్రంలోని విశ్వ బ్రాహ్మణులందరూ ఆర్థికంగా పురోభివృద్ధి చెందాలని, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో మంచి ఆయు ప్రమాణాలతో మంచి వాక్ శుద్ధి బుద్ధి బలంతో వర్ధిల్లాలని స్వామి వారి సన్నిధిలో విశేష పూజలు చేశారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమంలో ఎన్టీఆర్

# పుట్టింటికి కలిగి వెళ్లిన భార్య... మనస్థాపం చెందిన భర్త.

**క్రిమి సంహారక మందు తాగి భర్త ఆత్మహత్య.**



**జవహర్ నగర్ సెప్టెంబర్ 20: (వార్తా ప్రభ)**భార్యఅలిగి పుట్టింటికి వెళ్లి రాకపోవడంతో మనస్థాపం చెందిన భర్త క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్హెచ్ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాచారం ఫైర్వ్కిటింగ్ కాలనీలో యాదండ్ల సురేష్ అలియాస్ సతీష్ గౌడ్ భార్య దివ్య ఇద్దరు కుమారులతో కలిసి నివాసముంటున్నారు. సతీష్ గౌడ్ ప్రైవేట్ కంపెనీలో మార్కెటింగ్ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. అన్యోన్యంగా సాగిన వారి కుటుంబంలో గత 8 నెలలుగా భార్యాభర్తల మధ్య గొడవలు చోటు చేసుకోవడంతో పిల్లలతో సహా దివ్య అలిగి పుట్టింటికి వెళ్ళింది. పలుమార్లు పెద్దల సమక్షంలో రాజీ కుదిర్చిన ఆమెలో మార్పు రాలేదు. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన సతీష్ గౌడ్( 33) శుక్రవారం గుర్తుతెలియని క్రిమిసంహారకమందు తాగానని కుటుంబ సభ్యులకు తెలిపాడు. వెంటనే కుటుంబ సభ్యులు గాంధీ ధావకానకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడని వైద్యులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కల సాకారం.!

**కానిస్టేబుల్ కు ఉపాధ్యాయురాలి కొలువు..**




**కోదూరు, సెప్టెంబర్20(వార్తా ప్రభ) :**కానిస్టేబుల్ నుంచి ఉపాధ్యాయురాలిగా రాణించడం అనేది విద్యా సాధన, కష్టపడి పనిచేయడం వల్ల సాధ్యమవుతుందని ముప్పిరిశెట్టి అనూష నిరూపించింది.కోదూరు మండలం విశ్వనాధపల్లి గ్రామానికి చెందిన ముప్పిరిశెట్టి అనూష గత 5 సంవత్సరాలుగా కానిస్టేబుల్ గా బాధ్యతలు నిర్వహిస్తూ తమ లక్ష్యాలను మర్చిపోకుండా, ఉపాధ్యాయ వృత్తిలో రాణించడం కోసం ప్రయత్నాలు చేసి,పట్టుదలతో 2025 డీఎస్సీ లో ఉత్తీర్ణత సాధించింది.ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించి పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగం సాధించినపట్టకి తమ కలలను నెరవేర్చుకోవడానికి ఉపాధ్యాయ ఉద్యోగం కోసం ప్రయత్నించి, డీఎస్సీ పరీక్షలో విజయం సాధించి ఉపాధ్యాయురాలిగా మారింది. నిరంతర కృషి2018 లో డీఎస్సీ రాసి ఉత్తీర్ణత సాధించలేనప్పటికీనిరుత్సాహపడక నిరంతర కృషి, పట్టుదల, లక్ష్య సాధన పట్ల అంకితభావంతో పని చేస్తే విజయం సాధ్యమవుతుందని 2020లో పోలీస్ కానిస్టేబుల్ వ్రాత పరీక్షలో విజయం సాధించి నిరూపించింది.కోడూరు పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా సమర్ధవంతంగా పని చేస్తూ పోలీస్ ఉన్నతాధికారుల మన్నలను పొందింది.ఈ విజయం నాకు ప్రోత్సాహం అందించిన కుటుంబ సభ్యులకు అంకితమని, ఇకపై మంచి ఉపాధ్యాయురాలిగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దటమే నా లక్ష్యం అని పేర్కొంది.కానిస్టేబుల్ నుంచి ఉపాధ్యాయురాలుగా రాణించిన అనూషను కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారులు అభినందించారు.

# తీర ప్రాంతాల అభివృద్ధి ప్రదాత మండలి వెంకటకృష్ణారావు

**మాజీ డిసి వైస్ చైర్మన్ కాగిత రామారావు**



**కోడూరు,సెప్టెంబర్20( వార్తా ప్రభ) :** తీరప్రాంతాలను అభివృద్ధి చేసిన ఘనత కీర్తిశేషులు మండలి వెంకటకృష్ణారావు గారికే దక్కుతుందని డిసి వైస్ చైర్మన్ కాగిత రామారావు అన్నారు. దివిసీమ గాంధీ మాజీ మంత్రివర్యులు కీర్తిశేషులు మండలి వెంకటకృష్ణారావు శత జయంతోత్సవాల కార్యక్రమంలో భాగంగా కోడూరు ప్రధాన సెంటర్లో గల కృష్ణారావు విగ్రహానికి జనసేన పార్టీ నాయకులు కాగిత రామారావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు . సందర్భంగా కాగిత రామారావు మాట్లాడుతూ 1977 దివిసీమ ఉప్పెనలో సర్వస్వం కోల్పోయిన తీర ప్రాంత గ్రామాలను ప్రపంచ నలుమూల నుండి అనేక స్వచ్ఛంద సంస్థలను తీసుకువచ్చి అభివృద్ధి చేశారని కొనియాడారు.అనంతరం కోడూరు సెంటర్ గల ప్రజలకు మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, బడేవారిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు మరే గంగయ్య,పార్టీ మండల ఉపాధ్యక్షులు తోట సోమశేఖర రావు, ముద్దినేని చంద్రరావు అప్పికట్ల వినోద్, సనక జగన్, మల్లా వెంకటేశ్వరరావు, బచ్చు పూర్ణచంద్రరావు, చిట్టిప్రోలు శ్రీనివాసరావు, బండే రఘుపతి, ఉల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పై తెలంగాణ ప్రజలు తీవ్ర ఆగ్రహం గా ఉన్నారు

**బారాస నేత రవీందర్ యాదవ్ ఆగ్రహం**



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 20 (వార్తాప్రభ):** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని శేరిలింగంపల్లి యువనేత,భారాస సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ వెల్లడించారు.రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారాస బంపర్ మెజార్టీతో విజయం సాధించబోతున్నట్లుగా ధీమా వ్యక్తం చేశారు.క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి మంచి రెస్పాన్స్ ఉందని తెలిపారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో భారాస నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రవీందర్ యాదవ్.. కాంగ్రెస్ పార్టీకి హైదరాబాద్ నుంచి ప్రజలు ఓటమి రుచి చూపిస్తారని స్పష్టం చేశారు.రేవంత్ రెడ్డి చేస్తున్న అన్యాయాలు,అక్రమాలు అన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని వెల్లడించారు. సామాన్యులు కాంగ్రెస్ సర్కార్ లో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు.ఆ ప్రభావం ఈ ఉప ఎన్నికల్లో కనిపించబోతుందన్నారు.అంతే కాదు కేసీఆర్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని,కాంగ్రెస్ చేసిన మార్పు మాయ నుంచి ప్రజలు బయటపడ్డారని స్పష్టం చేశారు.వాస్తవాలను ప్రజలు గమనించారని,మోసాలతో ప్రజలను మభ్యపెట్టలేరని రవీందర్ యాదవ్ తెలిపారు.కేసీఆర్,కేటీఆర్ చేసిన అభివృద్ధే మా పార్టీని గెలిపిస్తుంది –రవీందర్ యాదవ్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అనంతరం శేరిలింగంపల్లిలోనూ ఉప ఎన్నిక రానున్నట్లుగా రవీందర్ యాదవ్ వెల్లడించారు.జూబ్లీహిల్స్ విజయంతో భారాస శేరిలింగంపల్లిలోనూ అదే ఊపును కొనసాగిస్తుందన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను ప్రజలు తిరస్కరిస్తున్నారని,వారిని చిత్తు చిత్తుగా ఓడించి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధం ఉన్నారన్నారు.శేరిలింగంపల్లిలో భారాస చాలా బలంగా ఉందన్నారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలు మరిచిపోలేదన్నారు.శేరిలింగంపల్లిలో అభివృద్ధికి నాటి భారాస సర్కార్,అప్పటి సీఎం కేసీఆర్ అత్యధిక నిధులను కేటాయించారని గుర్తు చేశారు. కేటీఆర్ అహర్నిషలు కష్టపడి నియోజకవర్గాన్ని అద్భుతంగా అభివృద్ధి చేశారని రవీందర్ యాదవ్ కొనియాడారు.రానున్న శేరిలింగంపల్లిలోనూ కేటీఆర్ ఆధ్వర్యంలో గెలవబోతున్నట్లుగా భారాస సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

# విజయవాడ అభివృద్ధిని ప్రతిబింబిస్తున్న నారెడ్కో స్థిరాస్తి ప్రదర్శన

**శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ ( గాంధీ)**




**విజయవాడ, సెప్టెంబరు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో రాష్ట్ర స్థిరాస్తి రంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని, అభివృద్ధిలో తిరోగమించిందని, ఆ కారణంగా రాష్ట్ర ప్రజలు కూడా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ గా నియమితులైన బొర్రా రాధాకృష్ణ (గాంధీ) వ్యాఖ్యానించారు. నగరంలోని ఏ కన్వెన్షన్‌లో జరుగుతున్న నారెడ్కో అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్ శనివారం రెండో రోజు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, సందర్శకుల కోసం ఏర్పాటు చేసిన లక్కీ డ్రాను ప్రారంభించి విజేతలను ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బొర్రా మాట్లాడుతూ విజయవాడ, అమరావతి ప్రాంతాలు రాష్ట్ర భవిష్యత్తుకు కేంద్ర బిందువుల వంటివని, ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులు కేవలం ఈ ప్రాంతానికే కాకుండా మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉపకరించేవని తెలిపారు . ప్రజలకు ఈ అభివృద్ధి పట్ల పూర్తి అవగాహన కల్పించేందుకు నారెడ్కో ఏర్పాటు చేసిన ఈ స్థిరాస్తి ప్రదర్శన చాలా ఉపయోగకరంగా ఉందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు కొనుగోలు దారులలో నమ్మకాన్ని పెంచి ఈ రంగం అభివృద్ధికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.విజయవాడ నగర పాలక సంస్థ తెలుగుదేశం పక్ష నేత బాల స్వామి మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగం మళ్లీ పుంజుకోవడానికి ప్రభుత్వం తీసుకుంటున్న సానుకూల చర్యలు మరింత ఉపశమనం కలిగిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో అమరావతి ప్రత్యేక స్థానం సంపాదిస్తుందని, ఇక్కడ ప్రతి ఇంటికి ఉద్యోగ, వ్యాపార అవకాశాలు లభించేలా పరిస్థితులు మారుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆదివారం తో ఈ కార్యక్రమం ముగియనుండగా గత రెండు రోజుల్లో 5 వేలకు పైగా సందర్శకులు ప్రదర్శనకు వచ్చి నూతనంగా స్థిరాస్తి కొనుగోలు పట్ల తమ ఆసక్తిని తెలియజేశారు. కార్యక్రమంలో నారెడ్కో సెంట్రల్ జోన్ ఛైర్మెన్ సందీప్ మండవ, రాష్ట్ర నిర్వహక ఉప కార్యదర్శి కిరణ్ పరుచూరి, హరి ప్రసాద రెడ్డి, చావా రమేష్, కోడ్ జగన్, వేమూరి సుబ్బారావు, ముసునూరి ప్రసాద్, శరత్, వాసిరెడ్డి వంశీ తదితరులు పాల్గొన్నారు

# మహిళా బతుకమ్మ ఉత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రులు








**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 20 (వార్తాప్రభ)** :తెలంగాణ సగర మహిళా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 24 వ తేదీన హైదరాబాద్ ట్యాంక్ బండ్ బతుకమ్మ ఘాట్ లో నిర్వహించనున్న సగర మహిళా బతుకమ్మ ఉత్సవాల పోస్టర్ ను రాష్ట్ర మంత్రులు ధనుసరి అనసూయ (సీతక్క),కొండా సురేఖ,తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల,తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర లు ఆవిష్కరించారు.తెలంగాణ సగర మహిళా సంఘం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలలో సగర మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తంగడపల్లి పల్లవి సగర,కోశాధికారి సూర జయమ్మ సగర,మణికొండ సగర మహిళా సంఘం అధ్యక్షురాలు సునీత సగర,సభ్యులు రోజా సగర,నిర్మల సగర తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరుని భక్తులకు అన్నసమారాధన...





**గుడ్లవల్లేరు: సెప్టెంబరు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో భక్తుల తాకిడి అధికమైంది. శనివారం దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మెయిల్ ప్రతినిధి పురిటిపాటి వీరారెడ్డి, విజయలక్ష్మి దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మెయిల్ మేనేజింగ్ డైరెక్టర్ పురిటిపాటి వెంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థికసాయంతో జరిగిందని నిర్వాహకులు తెలిపారు. 8వేల మంది భక్తులు అన్నప్రసాదాల్ని స్వీకరించారన్నారు. స్వామివారికి విశేషాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారి దర్శనానికి వేలాది మంది భక్తులు బారులు తీరారు. స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి తీర్థప్రసాదాల్ని భక్తులు స్వీకరించారు. స్వామివారి పూజా కార్యక్రమాల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# సాధారణ సర్వసభ్య సమావేశంలో అభివృద్ధిపై చర్చ



**చేజర్ల సెప్టెంబర్ 20 (వార్తాప్రభ)** చేజర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం సాధారణ సర్వసభ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అభివృద్ధిపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో సోమశిల ప్రాజెక్టు ఛైర్మన్ వేలూరు కేశవ చౌదరి ఎంపీపీ తూమాటి భాస్కర్ రెడ్డి జడ్పిటిసి పార్థసారథి చేజర్ల ఎంపీడీవో అమర్ సహా మండల అధికారులు పాల్గొన్నారు.పలు అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై ప్రజా సమస్యల పరిష్కారం మరియు ప్రభుత్వ పథకాల ప్రభావం వంటి అంశాలపై చర్చ సాగింది.మండలంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచనలు చేయడంతో పాటు సమన్వయంతో ముందుకు సాగాలని అధికారులు చర్చించుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఆయా సంబంధిత అధికారులు పాల్గొనడం జరిగినది.



# ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం - నాగేశ్వరరెడ్డి,



**రెడ్డిగూడెం సెప్టెంబరు 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర గ్రీన్ ఆంధ్రప్రదేశ్" పథకంలో భాగంగా మూడవ శనివారం సందర్భంగా రెడ్డిగూడెం MDO కార్యాలయంలో పరిశుభ్రతా కార్యక్రమం, మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పేదల పక్ష నాయకుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. పరిశుభ్రత, పచ్చదనం సమాజానికి ఎంతో అవసరమని, ఒక చెట్టు నాటడం అంటే భవిష్యత్తు తరాల కోసం మేలు చేయడమేనని ఆయన పేర్కొన్నారు.అలాగే, ప్రజల ఆరోగ్యం, పర్యావరణ రక్షణ కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. "సమాజం అభివృద్ధికి శుభ్రమైన వాతావరణం, పచ్చదనమే పునాది" అని నాగేశ్వరరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో PACS చైర్మన్ సుబ్బారెడ్డి అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శిల్పారామంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 20 (వార్తాప్రభ)**:మాదాపూర్ లోని శిల్పారామం లో నవరాత్రి,బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలను మరియు సారీస్ అఫ్ ఇండియా మేళ ను నిర్వహించడం జరుగుతుంది.శనివారం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా భరతనాట్యం మరియు ఒడిసి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది.సస్మితా మిశ్రా శిష్య బృందం ఒడిసి నృత్య ప్రదర్శనలో శుక్లమ్ బారాదరం,నాగేంద్ర హారయా,శంకరాభరణం పల్లవి,శ్రీ హరి స్తోత్రం,బట్టు,బసంత్ పల్లవి, మాతంగి,మోక్ష మొదలైన అంశాలను దివ్యశ్రీ, ఆర్వీ, ధన్వి, వన్య, అన్విక, శుభశ్రీ, అంకిత, ఐశ్వర్య,ప్రియా,మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.తనుశ్రీ బైనిక్ శిష్య బృదం భరతనాట్య ప్రదర్శనలో ఓం హరీం,నటేశ కౌతం, అయిగిరినందిని,ఓం జయంతంగ్ దేవి చాముండే,వినాయక కౌతం,పుష్పాంజలి,భైరవి శతకం,అగ్నికన్య, అంశాలను సానియా, సేజల్,వామిక,ద్యుతి,నవ్య,డివిలీన్,ఓజస్విత,నిరవి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని శాంతి ర్యాలీ



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 20(వార్తా ప్రభ ప్రతినిధి):** తెలుగు నాడు కాంటాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జెన్కో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పర్వతనేని సాంబశివరావు తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం జెన్కో రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి శివ నాగేశ్వరావు, తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం సీనియర్ నాయకులు పి వి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వతంత్ర కుమార్ దర్శనపు కార్మికుల ఉద్దేశించి మాట్లాడుతూ ఏపీ జెన్కోలో కాంట్రాక్ట్ కార్మికులందరూ సమైక్యంగా ఉద్యమాన్ని నిర్మించుకుంటూ వారి భవిష్యత్తు కోసం పోరాటం తీవ్ర రూపంలోకి తీసుకెళుతున్న విద్యుత్తు కాంట్రాక్ట్ కార్మికుల దీర్ఘకాల సమస్యలైన మా ప్రధాన డిమాండ్ సంస్థలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేసి నేరుగా వేతనాలు చెల్లించాలని కార్మికులు నినాదించినారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మందడపు దుర్గారావు, కార్యనిర్వాహక అధ్యక్షులు ఆకునూరి రత్నశేఖర్, కార్యనిర్వాహ కార్యదర్శి షేక్ జాన్ షరీఫ్, కోశాధికారి జొన్నలగడ్డ రాజేష్ ప్రచార కార్యదర్శి ఎల్వి సురేంద్ర రాజు, బి.వి కోటేశ్వరరావు ఉపాధ్యక్షుడు వి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఎంటర్ ప్రెన్యూర్ షిప్ కమ్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్






**మైలవరం,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో APMSME డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17వ తేదీ నుంచి ప్రారంభమైన ఎంటర్ ప్రెన్యూర్ షిప్ కమ్ స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ తరగతులు 4వ రోజు కొనసాగాయి.ఎంఎస్ఎంఇ (MSME) పెర్ఫార్మెన్స్ రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ (RAMP) పథకం కింద ఎంటర్ప్రెన్యూర్షిప్ అండ్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (E-SDP) ఆంధ్రప్రదేశ్లోని ఎన్టీఆర్ జిల్లాలో ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ప్రపంచ బ్యాంకు మద్దతుతో APMSME డెవలప్మెంట్ కార్పొరేషన్ మంగళగిరి మరియు విశాఖపట్నం లోని MSME టెక్నాలజీ సెంటర్, MSME మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వ సొసైటీ సహకారంతో అమలు చేస్తోంది.ఈ పథకాన్ని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఎన్టీఆర్ జిల్లా డిఐసి జీఎం మధు పర్యవేక్షణలో E-SDP లు నిశిత పరిశీలనలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈ ప్రారంభోత్సవానికి విశాఖపట్నంలోని MSME టెక్నాలజీ సెంటర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ జి.ప్రసాద రెడ్డి మరియు శిక్షణ అధిపతి అండ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.మురళీ కృష్ణ సారధ్యం వహించారు. ఆవిష్కరణ, నైపుణ్య అభివృద్ధి మరియు వ్యవస్థాపక మనస్తత్వాన్ని మిళితం చేసే 4 వారాల (20-రోజుల) కార్యక్రమాన్ని అందించాలని, RAMP కింద ఇటువంటి కార్యక్రమాలు ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లను ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా మార్చడానికి సాధికారత కల్పిస్తాయని డిప్యూటీ జనరల్ మేనేజర్ పేర్కొన్నారు. ESDP లు MSME పర్యావరణ వ్యవస్థకు మరియు దేశం యొక్క విస్తృత ఆవిష్కరణ ప్రకృతి దృశ్యానికి అర్థవంతంగా దోహదపడటానికి సరైన జ్ఞానం, వ్యవస్థాపక దృష్టి మరియు నైపుణ్యాలతో వారిని సన్నద్ధం చేస్తాయని పేర్కొన్నారు.ఈ స్కీం కింద లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మొత్తం ఎనిమిది E-SDP వర్క్షాప్లు ప్రారంభమయ్యాయి.ఎన్టీఆర్ జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి 240 మందికి పైగా నమోదు చేసుకున్నారు, ఇది యువ ఇంజనీర్లకు ఒక ముఖ్యమైన సామర్థ్యాన్ని పెంపొందించే చొరవగా మారింది.ఈ వర్క్ షాప్ యువతను వ్యవస్థాపకత మరియు ప్రత్యామ్నాయ కెరీర్ల వైపు ప్రేరేపించడం. నిర్మాణాత్మక శిక్షణా మాడ్యూళ్ల ద్వారా సాంకేతిక మరియు సాఫ్ట్ నైపుణ్య అభివృద్ధిని అందించడం.విద్యార్థులు కొత్త స్టార్ట్ అప్స్ లను ప్రారంభించడానికి, ఉన్న వ్యాపారాలను అభివృద్ధి చేయడానికి మరియు ఉపాధిని పెంచడానికి వీలు కల్పించడం.కోసం రూపొందిం చబడ్డాయి.ఈ సందర్భంగా ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు, డీన్ (ఇండస్ట్రీ రిలేషన్స్) డా. వి. సూర్యనారాయణ మరియు వివిధ విభాగాల హెచ్ఒడిలు జిల్లాలో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మరియు APMSME డెవలప్మెంట్ కార్పొరేషన్, మంగళగిరి వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# అనాథీనం, సొసైటీ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు - ఎమ్మెల్యే రాము

- భూ సమస్యలపై దృష్టి పెట్టిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. నియోజకవర్గ రెవిన్యూ యంత్రాంగంతో సమావేశమైన ఎమ్మెల్యే.. గత పాలకుల అస్తవ్యస్త విధానాలతో.. ప్రజల భూ సమస్యలు రెట్టింపయ్యాయి



**గుడివాడ,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గంలో దశాబ్దాలుగా సమస్యాత్మకంగా అనాధీనం, సొసైటీలు, కండిషన్ పట్టాల భూ సమస్యలను పరిష్కరించడంపై ఎమ్మెల్యే వెనిగండ్ల రాము దృష్టి పెట్టారు. సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై గుడివాడ, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల తాసిల్దార్లతో ప్రజా వేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే రాము శనివారం సమావేశం అయ్యారు. నియోజకవర్గంలో ప్రధానంగా నందివాడ మండలంలో నెలకొన్న సమస్యలను తాసిల్దార్ గురుమూర్తి రెడ్డి ఎమ్మెల్యే రాముకు వివరించారు. మండలంలో ప్రధానంగా నెలకొన్న భూ సమస్యలను ఫోన్ ద్వారా.. ఎమ్మెల్యే రాము జిల్లా కలెక్టర్ బాలాజీ దృష్టికి తీసుకువెళ్లారు. ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలతో ప్రజలు పడుతున్న కష్టాలను ఎమ్మెల్యే రాము కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ నేడు నిర్వహించిన సమావేశంలో నందివాడ మండలంలోని ఇలపర్రు, తమిరిశ, పోలుకొండ, రుద్రపాక గ్రామాల్లో భూ సమస్యలను గుర్తించినట్లు తెలిపారు. ఆ గ్రామాల్లో అనాధీనం, సొసైటీ భూములు 19 వందల ఎకరాల వరకు సమస్యాత్మకంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. ప్రజల భూ సమస్యలను ఫోన్ చేసి తెలపగా తక్షణమే స్పందించిన కలెక్టర్ బాలాజీ... సమస్యల పరిష్కారానికి శాఖాపరమైన నివేదికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారని ఎమ్మెల్యే రాము తెలిపారు. కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ యంత్రాంగం క్షేత్రస్థాయిలో భూ సర్వేలు పూర్తిచేసి సమగ్ర నివేదికలను కలెక్టర్ అందించడం ద్వారా... దశాబ్దాల భూ సమస్యలకు పరిష్కారం లభించినట్లు అవుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గత ప్రభుత్వా అనాలోచిత విధానాలతో ప్రజల భూ సమస్యలు రెట్టింపయ్యి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వచ్చిందని ఎమ్మెల్యే రాము ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నందివాడ, గుడివాడ, గుడ్లవల్లేరు మండల తాసిల్దారులు గురుమూర్తి రెడ్డి, కిరణ్, లోకరాజు, పలువురు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ బిల్లుకు చట్టభద్రత కల్పించాలి - ఎమ్మార్పీఎస్ నాయకులు



**గుడివాడ,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ ఆదేశాల మేరకు నందివాడ మండల రెవెన్యూ ఇంచార్జ్ అధికారి నాగబాబుకి రాష్ట్ర అసెంబ్లీ మరియు పార్లమెంట్ సమావేశాల్లో రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2004 సంవత్సరంలో ఎస్సీ వర్గీకరణ రద్దయిన తర్వాత రాష్ట్రంలో కొత్త రిజర్వేషన్ కోసం అనేక పోరాటాలు చేసినా అనంతరం 1/8/2024 న రాష్ట్ర ప్రభుత్వాలకు ఏ బీసీలుగా వర్గీకరణ చేసే అధికారం ఉందని సుప్రీంకోర్టు సంచలనాత్మకమైన తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. కావున వచ్చే పార్లమెంటు అసెంబ్లీ సమావేశాల్లో ఏబీసీలుగా వర్గీకరణ చేసే బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఏపీ ఎమ్మార్పీఎస్ వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఎస్సీ ఉద్యోగం నియమకాల్లో ఏబీసీలుగా వర్గీకరణ చేసిన తర్వాత మాత్రమే ఎస్సీ ఉద్యోగ నియామకాలు చేయాలని రాష్ట్రంలో ఎంతోమంది మాదిగ యువత నిరుద్యోగులుగా ఉన్నారని రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టిన తర్వాత చట్టబద్ధత చేస్తూ ప్రభుత్వం అధికారికంగా జీవో ఇస్తే ఎంతోమంది మాదిగ నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు కంచర్ల సుధాకర్ మాదిగ, కృష్ణా జిల్లా ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొదమల గంగాధర్ మాదిగ, నందివాడ మండలం నాయకులు మద్దాల ఇస్సాకు మాదిగ, గుడివాడ నియోజకవర్గ ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు తాళ్లూరి ప్రశాంత్ మాదిగ, నియోజవర్గ నాయకులు కొల్లూరి కిరణ్ మాదిగ, వేసుపోగు సాగర్ మాదిగ, వేసుపోగు నాని మాదిగ వంగెవరపు రవితేజ మాదిగ, ఐలపోగు శీను మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ మెటీరియల్ పంపిణి చేసిన దారపురెడ్డి భాస్కరరావు



**హనుమాన్ జంక్షన్,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** ముద్దాయి కుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 6 నుంచి 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులైన దారపురెడ్డి భాస్కరరావు తాను స్వయంగా తయారు చేసిన జనరల్ నాలెడ్జ్ మెటీరియల్ను ఉచితంగా పంపిణీ చేశారు. విద్యార్థినీ విద్యార్థులకు దసరా సెలవులు వృధా కాకుండా రోజు కొంచెం విషయపరిజ్ఞానాన్ని పెంచుకోవడానికి ఈ మెటీరియల్ దోహదపడుతుందని ఆయన తెలిపారు. పాఠశాల స్థాయిలో భూగోళం, చరిత్ర, అర్థశాస్త్రం పౌర శాస్త్రానికి సంబంధించిన ప్రాథమిక సమాచారంతోపాటు రాష్ట్ర సమాచారం, దేశ సమాచారం, ప్రపంచ సమాచారం ప్రతి ఒక్కరూ కచ్చితంగా నేర్చుకోవాలని తద్వారా వివిధ పోటీ పరీక్షల్లో మంచి విద్యార్థులుగా రాణించవచ్చునని బాలల దినోత్సవం, రాజ్యాంగ దినోత్సవం, మాతృభాషా దినోత్సవం, హిందీ దినోత్సవం, రిపబ్లిక్ డే తదితర ప్రాముఖ్యత కలిగిన సందర్భాలలో విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించే జీకే మెటీరియల్ దోహదపడుతుందని భవిష్యత్తులో వివిధ పోటీ పరీక్షలకు ఈ విషయ పరిజ్ఞానం తెలుసుకోవడం ద్వారా మంచి ఉద్యోగ అవకాశాలు కూడా పొందవచ్చునని సూచించారు. ఆంగ్ల ఉపాధ్యాయులు బి జాన్సన్, గణిత ఉపాధ్యాయులు పాగోలు నాగేంద్రరావు, మాట్లాడుతూ వివిధ ప్రత్యేక సందర్భాల్లో నిర్వహించి క్విజ్ పోటీలకు విద్యార్థులను తయారు చేయడానికి ఈ మెటీరియల్ ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఈ మెటీరియల్ ఉపయోగించుకోవాలని సూచించారు. జీవ శాస్త్ర ఉపాధ్యాయులు కే నవ్య, హిందీ ఉపాధ్యాయురాలు జే పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఏఎన్ఆర్ లో అక్కినేని జయంతి వేడుకలు




**గుడివాడ,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో పద్మవిభూషణ్ డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి కళాశాల పాలకవర్గం, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కె.ఎస్.అప్పారావు మాట్లాడుతూ తెలుగు ప్రజలు ఉన్నంత కాలం వారి గుండెల్లో అక్కినేని చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు, అక్కినేని కళారంగానికి చేసిన సేవలను కొనియాడారు. గుడివాడలోని కళాశాలకు భూరి విరాళమిచ్చినందుకు ఆ కళాశాలకు అక్కినేని నాగేశ్వర రావు పేరిట ఏఎన్ఆర్ కళాశాల అని నామకరణం చేసారని తెలియజేసారు. కళాశాల ప్రెసిడెంట్ యల్.ఆర్.కె. ప్రసాద్ మాట్లాడుతూ ఒక రైతు కుటుంబములో పుట్టి నాటక రంగం ద్వారా వెండి తెర మీదకు వచ్చిన మహనీయుడు అక్కినేని నాగేశ్వర రావు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ మాట్లాడుతూ అక్కినేని నాగేశ్వరరావు పలురకాల సాంఘిక, పౌరాణిక, జానపద సినిమాలలో నటించి ప్రేక్షకులను మెప్పించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల పలక వర్గ సభ్యులు కొల్లి శ్రీనివాస్, పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు కె. వెంకటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్.పద్మజ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.రామారావు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని అక్కినేని విగ్రహం వద్ద పూలు సమర్పించి నివాళులర్పించారు.

# మొదటి మ్యాచ్ లోనే ఘనవిజయం సొంతం చేసుకున్న "డేవిడ్ కింగ్స్"

- నేడు ఘనంగా ప్రారంభమైన ఆంధ్ర వెటరన్స్ ప్రీమియర్ లీగ్
- డేవిడ్ కింగ్స్ ఫ్రాంచైజీ ఓనర్ డా.చిట్టూరి డేవిడ్ రాజు




**కాకినాడ,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** బోర్డ్ ఆఫ్ వెటరన్ క్రికెట్ ఇన్ ఇండియా అనుబంధ సంస్థ ఆంధ్ర వెటరన్స్ ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంలో శనివారం విజయవాడలో ఎవిపిఎల్ ప్రెసిడెంట్ గోకరాజు గంగరాజు సమక్షంలో ఘనంగా ప్రారంభమయ్యాయని కాకినాడ నుంచి "డేవిడ్ కింగ్స్" ఫ్రాంచైజీ ఓనర్, మిరాకిల్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ చైర్మెన్ డాక్టర్ చిట్టూరి డేవిడ్ రాజు కాకినాడ రూరల్ సి.వై.ఎఫ్ కార్యాలయంలో మీడియాకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డేవిడ్ రాజు మాట్లాడుతూ క్రికెట్ ప్రేమికులకు ఈ ప్రీమియర్ లీగ్ మంచి పండుగ వాతావరణాన్ని కల్పిస్తుందన్నారు. మొదటి మ్యాచ్ లోనే స్వారా సూపర్ హీరోస్ పై డేవిడ్ కింగ్స్ ఘనవిజయం సాధించింది అన్నారు. అదేవిధంగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రటరీ, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, కాకినాడ క్రికెట్ అసోసియేషన్ కమిటీ సభ్యులు నన్ను ఎంతో ప్రోత్సహించారు అన్నారు. ఈ సందర్భంగా సి.వై.ఎఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బి.హెచ్.వి మూర్తిరాజు మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి క్రీడలు చాలా అవసరమని నేటి సమాజంలో యువత వీడియో గేమ్స్ బానిసై వారి భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారన్నారు. క్రిస్టియన్ లీడర్స్ డేవిడ్ రాజు లాంటి ప్రోత్సహించే వారు ఉండడం వల్ల గత 27ఏళ్ళుగా ఎంతోమందికి క్రీడల నిర్వహించి తద్వారా సి.వై.ఎఫ్ ఆధ్యాత్మికంగా సన్మార్గంలో నడిపించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది సబ్బతి డేవిడ్ సామ్యూల్, ఎస్సీ కార్పొరేషన్ స్టేట్ మాజీ డైరెక్టర్ జంగా గగారిన్, సి.వై.ఎఫ్ నాయకులు జాన్ విక్లిఫ్, తదితరులు పాల్గొన్నారు.

# మానవతా గుడివాడ వారి ఆధ్వర్యంలో అన్నదానం



**గుడివాడ,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** శనివారం స్థానిక ఏలూరు రోడ్ లోని కర్ల కోటేశ్వరరావు వృద్ధాశ్రమములో మానవతా సభ్యురాలు గుళ్ళపల్లి శైలజ అత్తమామలైన గుళ్ళపల్లి హరినారాయణ, బేబీసరోజినిల్ల జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పితృ పక్షాల సందర్భంగా కుమారుడు వెంకటేశ్వరరావు,కోడలు శైలజలు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా పర్యావరణ కమిటీ చైర్మన్ దండమూడి జయలక్ష్మి, గుడివాడ మానవతాశాఖ అధ్యక్షులు దండమూడి సీతారామస్వామి, ఉమ్మడి కృష్ణాజిల్లా సమన్వయకమిటీ చైర్మన్ పొట్లూరి వీరశేషగిరిరావు, కార్యదర్శి నందమూరి పద్మజ, కోశాధికారి రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు ఘంటసాల రామకృష్ణ, కార్యవర్గసభ్యులు సామి రామమోహనరావు, పోతార్లంక వీరలక్ష్మయ్య, కోన రామారావు, రాధ, శైలజ, గుడివాడ మానవతాశాఖ చైర్మన్ పిన్నమనేని వేణుగోపాల రావు, సతీమణి పూర్ణేందిర, కుమార్తె తేజ, మనుమడు ఈడే శ్రీనివాసరావు, ఇతర మానవతా సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# మోడీ జన్మదినం సందర్భంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం



**గుడివాడ,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సేవా పక్షోత్సవాల లో భాగంగా శనివారం పట్టణంలోని వేణుగోపాలస్వామి దేవస్థానంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం దేవస్థాన పాలకవర్గ కమిటీ అధ్యక్షులు అంగడాల సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో కందుల వేణు గోపాలరావు మరియు కార్యవర్గ సభ్యులు మరీదు సీతారామయ్య, తదితరులు మరియు భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అంగడాల సతీష్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ రెండు వరకు అనగా 15 రోజులపాటు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని దీనికి ప్రజలు పెద్ద ఎత్తున సహకరిస్తున్నారని దీంట్లో భాగంగానే ఈరోజు దేవస్థాన ప్రాంగణంలో పరిశుభ్రం చేశామని తెలిపారు. నరేంద్ర మోడీ ఒక ప్రధానిగా కాకుండా ఒక సేవకుడిగా మారి ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నారని అలాంటి ప్రధానమంత్రి మనకు రావడం మన అదృష్టమని వారు దేశ ప్రజలందరూ ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జన్మదినోత్సవాలు జరుపుకోవాలని ఆ ముక్కోటి దేవతలు ఆశీస్సులు నరేంద్ర మోడీ పై ఉండాలని ఆకాంక్షించారు.

# రైతులకు ఎలాంటి ఆందోళన వద్దు

- రైతులందరికీ యూరియాను సరఫరా చేస్తాం
- సొసైటీ చైర్మన్ పొందూరు నాగేశ్వరరావు



**పెనుగంచిప్రోలు,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని కూటమి ప్రభుత్వం రాగానే రైతులకు కొత్త ఉత్తేజం ఏర్పడేలా సీఎం చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని, రైతులు ఎలాంటి ఆందోళన వద్దని, రైతులకు సకాలంలో యూరియాని సరఫరా చేయడంలో ఈ కూటమి ప్రభుత్వం ముందు ఉంటుందని గుమ్మడిదూరు సొసైటీ చైర్మన్ పొందూరు నాగేశ్వరావు తెలిపారు.శనివారం సొసైటీలో యూరియా కట్టలను సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పొందూరు శ్రీనివాసరావు , తెలుగు యువత అధ్యక్షులు సామినేని సైదాశ్వర రావు, ఇంటూరు జవహర్లాల్, సొసైటీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు..

# ఎల్ సి ఆఫ్ గుడివాడ వారీ ఆధ్వర్యంలో కళ్లజోళ్ల పంపిణీ




**గుడివాడ,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** లైన్స్ క్లబ్ ప్రగతి ఆఫ్ గుడివాడ ఆధ్వర్యంలో ఆర్ సి ఎం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో పది రోజుల క్రితం నేత్ర పరీక్షలు చేసి దృష్టిలోపం ఉన్న వారిని నిర్ధారణ చేసి శనివారం ఎర్రంశెట్టి శ్రనివాసరావు సహకారంతో కళ్ళజోళ్ళు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ సి ఎం ఇంగ్లీష్ మీడియం స్కూలు సిబ్బంది మరియు లైన్స్ క్లబ్ ప్రగతి సభ్యులు అధ్యక్షులు మాదల సురేష్, కార్యదర్శి పామర్తి కేశవరావు, ఉపద్రష్ట రాంబాబు, ఎం వీరశేఖర్, రామదేని వేణుబాబు, కట్టా రవీందర్, నల్లారి శేషగిరిరావు, సనక సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# 8 వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవం - 2025



**గుడివాడ,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** గుడివాడ అర్బన్ ఏరియా పరిధి లోని స్కావెంజర్స్ కాలనీ లో 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవం – 2025 ను నిర్వహించారు. ఇందులో భాగంగా శనివారం సమన్వయ చర్యలు మరియు డిజిటలీకరణ కార్యక్రమాలు అంగన్వాడీలో నిర్వహించారు. పైకార్యక్రమాలకు ముఖ్య అతిథిగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి సి డి పి ఓ విజయ ఫ్లోరెన్స్, సూపర్వైజర్ జయంతి లు పాల్గొని ఆ ప్రాంతంలోని తల్లులకు కలిగించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు టి దుర్గా కుమారి, ఎమ్ డి నగీనా, జి. రాజ్యలక్ష్మి, ఎమ్ ఎస్ కె రమాదేవి, మరియు ఏఎన్ ఎం వనజ తదితరులు పాల్గొన్నారు.

# మానవ సేవే మాధవ సేవ

**-కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మజ్జాడ నాగరాజు**



**గుడివాడ,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :** శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం అధ్యక్షులు పుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మజ్జాడ నాగరాజు సహకారంతో ధనియాల పేట లోని అంగన్వాడి 3 స్కూల్లో కుక్కర్, గ్లాసులు మరియు వంట పాత్రలు (సుమారు 5 వేలు రూపాయలు విలువ గల సామాగ్రి ) వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా మజ్జాడ నాగరాజు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అనే నినాదం తో శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం అనేక సేవా కార్యక్రమం చేస్తున్నం దున మేము కూడా గతంలో అనేక సేవా కార్యక్రమం చేసి ఉన్నందున మానవసేవే మాధవసేవగా ఆదర్శంగా తీసుకుని ధనియాల పేటలోని అంగన్వాడి స్కూల్ 3 నందు వంట సామాగ్రి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానం సభ్యులు కోడూరి ప్రభు, ముక్కోలు రాము, జాజుల మునీంద్ర, పమిడి సుబ్రహ్మణ్యం, మార్గాని లలిత, పోలవరపు శ్రీనివాసరావు, జాజుల తాతారావు, దత్తి రామారావు, తమ్మినేని చంద్రశేఖర్, అంగన్వాడీ టీచర్స్ ఆయాలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వాసవి జాగృతి క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో మందపాడులో జరిగిన విఘ్నేశ్వర స్వామి వారి నవరాత్రుల పురస్కరించుకొని ఆదివారం నాడు జరుగు అన్నదాన కార్యక్రమానికి గుప్పెడు బియ్యం కార్యక్రమం కింద 26 కేజీల బియ్యాన్ని ఆలయ కమిటీ వారికి అందజేస్తున్న దృశ్యం.. ఈ కార్యక్రమం లో క్లబ్ అధ్యక్షులు శేగు వెంకటప్రసాద్, శేగు బబిత కార్యదర్శి కంతేటి హరినాథ్ బాబు, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ గాదె మోహన్ బాబు, శాశ్వత సభ్యురాలు సంపూర్ణమ్మ, మునగా వాసవి తదితరులు పాల్గొన్నారు.

–గుడివాడ,సెప్టెంబరు 20 (వార్తాప్రభ) :

## ప్రకటన

శ్రీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, కాకినాడ యొక్క పాలకవర్గం ఎన్నికల కొరకు, జిల్లా కలెక్టర్ కాకినాడ వారిచే నోటిఫికేషన్ జారీ చేయబడినది. దాని ప్రకారం 26-09-2025న నామినేషన్స్ స్వీకరణ, 28-09-2025 నామినేషన్స్ ఉపసంహరణ పోటీ ఉన్నట్లు అయితే 05-10-2025 తారీకున రహస్య బ్యాలెట్ పద్ధతిలో బ్యాంకు ఆవరణలో ఎన్నికలు జరుపబడును అని ఎన్నికల అధికారి ఐన Sri. P.Durga Prasad., Asst. Registrar వారు తెలియచేసియున్నారు. సదరు వివరములు అన్నియు బ్యాంకు నోటీసు బోర్డు నందు ఉంచడమైంది అని తెలియచేయడమైనది.

